


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 11 మార్చి 2022 సంపుటి: 03 సంచిక: 183 పేజీలు: 4 వెల: రూ 3-00


## టీడీపీ సభ్యులపై సీఎం జగన్ సీరియస్



### టీడీపీ సభ్యుల అనుచిత ప్రవర్తనతో గవర్నర్‌కు అవమానం
### రాజ్యాంగ వ్యవస్థలంటే చంద్రబాబుకు కడుపు మంట
### అసెంబ్లీ సమావేశాల్లో సీఎం వైఎస్ జగన్

అమరావతి: అనుచిత ప్రవర్తనతో టీడీపీ సభ్యులు.. గవర్నర్‌ను అవమానించారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ, చంద్రబాబు సభకు ఎందుకు రావడం లేదో ఆయనకే తెలియట్లేదన్నారు."గవర్నర్ వయసుకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిదీ. గవర్నర్ పట్ల ఇటువంటి ప్రవర్తనతో గతంలో ఎప్పుడూ చూడలేదు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నడూ ఇలా చేయలేదు. రాజ్యాంగ వ్యవస్థలంటే చంద్రబాబుకు కడుపు మంట. చంద్రబాబు దిగజారుడు రాజకీయాలకు ఇది నిదర్శనం. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకొచ్చే ఒక పథకం ఉందా?. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు పథకం గుర్తుకొస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు చంద్రబాబు ఏ రోజూ విలువ ఇవ్వలేదని" సీఎం జగన్ మండిపడ్డారు."ఏ ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీకే ప్రజలు పట్టం కట్టారు. 87 మున్సిపాలిటీలకు గానూ 84 గెలిచాం. 12 కార్పొరేషన్లనూ వైఎస్సార్‌సీపీ గెలుచుకుంది. స్థానిక ఎన్నికల్లో 98.6 శాతం వైఎస్సార్‌సీపీనే గెలిచిందని" సీఎం వైఎస్ జగన్ అన్నారు."ప్రజలు వైఎస్సార్‌సీపీ పార్టీపై అభిమానం చూపించారు. మేం చేస్తున్న మంచిని ప్రజలు ఆశీర్వదించారు. కోవిడ్ కష్ట సమయంలోనూ సంక్షేమ పాలన ఆగలేదు. జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రజలు నమ్మారు. చంద్రబాబు గత పాలనకు ఛీకొడుతూ ప్రజలు తీర్పునిచ్చారు. గత ప్రభుత్వ పాలనను, మా పాలనను పోల్చి చూడాలని ప్రజలను కోరుతున్నా. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. లంచం లేకుండా చంద్రబాబు ఏ పథకాన్నైనా ఇచ్చారా? అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్నాం. ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ చంద్రబాబు ఇచ్చిన పెన్షన్లు ఎన్ని?. చంద్రబాబు 42 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక నెలకు 62 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి ఇస్తే.. మేం రూ.2500 ఇచ్చాం. పదవుల గురించే తప్ప ఏరోజూ ప్రజల గురించి చంద్రబాబు ఆలోచించలేదని'' సీఎం జగన్ దుయ్యబట్టారు."రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. పాలనలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. 34 నెలల కాలంలో గ్రామ సచివాలయ వ్యవస్థతో మార్పులు తెచ్చాం. కొత్త జిల్లాలతో పరిపాలన వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టాం. కుప్పం రెవెన్యూ డివిజన్ కావాలని అడుగుతున్నారు. ఎవరికి ఎంత విజన్ ఉందో ప్రజలే ఆలోచించాలి. ప్రజల భవిష్యత్తు చంద్రబాబుకు అవసరం లేదు. చంద్రబాబు ప్రైవేట్ స్కూళ్ల కోసం పనిచేశారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి తీసుకొస్తున్నాం. అన్ని వర్గాల విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదవాలన్నదే మా ఆకాంక్ష. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయానుభవం ఎవరికి ఉపయోగం?. వెన్నుపోటు రాజకీయాన్ని మాత్రం బాబు కొనసాగిస్తున్నారని" సీఎం జగన్ నిప్పులు చెరిగారు.

## 'ఐదుగురు సీఎంల వద్ద పనిచేసిన ఘనత ఆయనది'



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మాజీ సభ్యుడు కొణిజేటి రోశయ్య మృతిపై సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుడు స్థాయి నుంచి శాసన మండలి సభ్యుడుగానూ, శాసన సభ్యుడుగానూ, మంత్రిగానూ, ఎంపీగానూ, ముఖ్యమంత్రి, చివరకు గవర్నర్‌గానూ కొనసాగిన ఘనత రోశయ్యదన్నారు.ఆయన ఏ బాధ్యత నిర్వర్తించినా అందరికీ ఆదర్శంగా, అందరూ కొనియాడే మనిషిగానే నిలిచారన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐదుగురు ముఖ్యమంత్రుల వద్ద ఆయన పనిచేశారన్నారు. నాన్న వైఎస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నారని, వారిద్దరి మధ్య మంచి సంబంధాలు ఉండేవన్నారు. ఇద్దరూ మంచి స్నేహితులుగా ఉండేవారని, అలాంటి రోశయ్య గారు ఇవాళ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు సీఎం జగన్. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు వల్లూరి నారాయణమూర్తి, వీవీఎస్ఎస్ చౌదరి, కడప ప్రభాకర్ రెడ్డి, మంగమూరి శ్రీధర్ కృష్ణారెడ్డి, గారపాటి సాంబశివరావు , శ్రీమతి టీఎన్ అనసూయమ్మ, వి వేణుగోపాలరెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి, యడ్లపాటి వెంకటరావు వీరందరి మృతికి కూడా ఈ సభ ద్వారా సీఎం జగన్ సంతాపం తెలియజేశారు. అనంతరం మృతి చెందిన మాజీ సభ్యులకు సంతాప సూచకంగా శాసనసభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం గవర్నర్ ప్రసంగంపై చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మేరకు గవర్నర్ ప్రసంగం సందర్భంగా టీడీపీ ప్రవర్తించిన తీరును శ్రీకాంత్‌రెడ్డి ఖండించారు.



## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో జంబ్లింగ్ నోటిఫికేషన్ను సస్పెండ్ చేసిన హైకోర్టు

అమరావతి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెడుతూ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ను హైకోర్టు సస్పెండ్ చేసింది. జంబ్లింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా విచారణ జరిపిన హైకోర్టు.. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. ఇంటర్ పరీక్షల్లో జంబ్లింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పిటిషన్పై విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ను హైకోర్టు సస్పెండ్ చేసింది. హైకోర్టు తీర్పుతో ప్రాక్టికల్ పరీక్షలు వాయిదాపడే అవకాశం ఉంది సొంత కళాశాలల్లోనే ప్రాక్టికల్ పరీక్షలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇంటర్ పరీక్షలకు కొత్త షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన పరీక్ష తేదీలను వాయిదా వేసి.. కొత్త తేదీలను రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించింది. ఏప్రిల్ 22న పరీక్షలు మొదలై మే 12 వరకు జరుగనున్నాయి. విద్యాశాఖ ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్ 8 నుంచి 28 వరకు జరగాల్సి ఉంది. జేఈఈ మెయిన్ పరీక్షలను ఏప్రిల్ 16 నుంచి 21 వరకు నిర్వహిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రెండు రోజుల కిందట ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేసినట్లు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు.



## 'స్కోచ్' అవార్డుల్లో మరోసారి సత్తాచాటిన ఏపీ పోలీస్‌శాఖ




అమరావతి: పోలీస్, రక్షణ విభాగంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. వరుసగా 2020, 2021లో జాతీయ స్థాయిలో ఏపీ పోలీస్ శాఖ మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటింది. "స్కోచ్" జాతీయ సంస్థ రాష్ట్రానికి ప్రకటించిన 56 అవార్డులలో 23 అవార్డులను ఏపీ పోలీస్‌శాఖ సొంతం చేసుకోవడం విశేషమని చెప్పుకోవచ్చు. స్వర్ణంతో పాటు ఎనిమిది రజత పతకాలతో మొత్తం 23 అవార్డులు ఏపీని వరించాయి. దేశంలోనే అత్యధిక అవార్డులు(175)తో ఇతర రాష్ట్రాలకు ఏపీ పోలీస్‌శాఖ ఆదర్శంగా నిలుస్తోంది. మహిళల భద్రత, నిర్ణీత సమయంలో చార్జ్ షీట్ల దాఖలు, పోలీస్ శాఖ పరిపాలనలో పూర్తి స్థాయి డిజిటైజ్ విధానం, క్లిష్టమైన కేసులను చేధించడం, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విభాగాలలో రాష్ట్ర పోలీసులు అవార్డులు పొందారు. ప్రజా సేవలో జాతీయ స్థాయిలో తమ పనితీరుతో ఆకట్టుకున్న ప్రతి ఒక్కరికీ ఏపీ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. "స్కోచ్'' అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలవడంపై అసెంబ్లీలో మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి మంత్రులు తమ ఆనందాన్ని తెలియజేశారు. వివిధ విభాగాల్లో స్కోచ్ అవార్డుల్లో ఏపీ మొదటి స్థానంలో నిలవడంపై మంత్రులు కురుసాల కన్నబాబు, వెలంపల్లి శ్రీనివాసరావు, వి అనిల్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## చరిత్ర సృష్టించిన 'యోగి'

### వరసగా రెండో సారి ఉత్తరప్రదేశ్ పీఠంపై కూర్చోనున్న తొలి సిఎం
### మరెన్నో రికార్డులు తిరగరాయనున్న ఆదిత్యనాథ్

లక్నో: ఉత్తరప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఘన విజయం సాధించి పెట్టిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మరో సారి సిఎంగా బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే ఆయన ఎన్నో సరికొత్త రికార్డులు సృష్టించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో అయిదేళ్ల పదవీకాలం పూర్తయిన తర్వాత మరోసారి అధికారం చేపట్టే మొదటి ముఖ్యమంత్రిగా యోగి రికార్డు సృష్టిస్తారు.ఆ రాష్ట్రంలో 1985 తర్వాత అధికారాన్ని తిరిగి నిలబెట్టుకున్న తొలి పార్టీ గా బిజెపి రికార్డు సృష్టిస్తుంది. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు తిరిగి ఆ పదవిని చేపట్టినప్పటికీ వారు అయిదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేయలేదు. యోగి మాత్రం అయిదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసిన తర్వాత మళ్లీ ఆ పదవిని చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంఎల్‌ఎగా పోటీ చేసి గెలిచి యుపి ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం 15 ఏళ్లలో తొలిసారి అవుతుంది. అదే విధంగా నోయిడాలో పర్యటించి పదవిని నిలబెట్టుకునే నేతగా కూడా ఆయన నిలవనున్నారు. నోయిడాలో పర్యటించిన ముఖ్యమంత్రి పదవిని కోల్పోతారనే నమ్మకం గతంలో బలంగా ఉండేది.49 ఏళ్ల యోగి ఆదిత్యనాథ్ మొదట్లో గోరఖ్‌పూర్ మఠానికి పరిమితమై ఉండేవారు. ఆయన ' హిందూ హృదయ సామ్రాట్' అని ఆయన మద్దతుదారులు అంటారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని పౌరీ గర్వాల్ ప్రాంతానికి చెందిన పంచుర్‌లో 1972 జూన్ 5న జన్మించిన ఆదిత్యనాథ్ 1990లో అయోధ్యలో రామమందిరం నిర్మాణం కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొనేందుకు ఇల్లు వదిలిపెట్టారు. గర్వాల్ యూనివర్శిటీనుంచి సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన అప్పటి బిజెపి నేత మహంత్ అవైద్యనాథ్ శిష్యరికంలో రాజకీయాల్లో ఎదిగారు. తన తర్వాత యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్ మందిరానికి ప్రధాన అర్చకుడవుతారని అవైద్యనాథ్ ప్రకటించారు.



## టీడీపీ పార్టీ కార్యకర్తను పరామర్శించిన నాయకులు

### -కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం
### -తిప్పలదోడ్డి సర్పంచ్ భర్త మల్లయ్య ను పరామర్శించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

కౌతాళం కౌతాళం మండలం లోని తిప్పలదోడ్డి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకుడు సర్పంచ్ భర్త అద్దాలు మల్లయ్య కు కాలుకు దెబ్బ తగిలి కర్నూలు విశ్వభారతి హాస్పిటల్ లో సర్జరీ చేసుకోని ఇంటికి చేరుకోవడం తో వారిని పరామర్శించుటకు మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారు సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు వచ్చి ఆరోగ్య విషయాలు తెలుసుకోని ధైర్యము చెప్పారు అనంతరం మల్లయ్య కు అని విధాలుగా అందుకుంటామని భయపడవద్దని అన్నారు నా కాలు సర్జరీ కి ఆర్థిక సహాయం చేసిన మా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారు కి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు కి తిప్పలదోడ్డి మల్లయ్య ధన్యవాదాలు తెలియజేశారు మల్లయ్య ను పరామర్శించిన వారు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుధీర్ రెడ్డి, రైతు సంఘం కార్యదర్శి నాడిగేని అయ్యన్న, నీలకంఠ రెడ్డి, బిసి సంఘం జిల్లా కార్యదర్శి కురుగోడు, కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి, వందగల్ మాజీ సర్పంచ్ నరసింహులు, లక్ష్మీకాంత్, ఈరయ్య,ఓబులాపురం నరసింహులు, తిమ్మాపురం కేశవ్, ఐ టిడిపి బృందం సల్మాన్ రాజు లక్ష్మారి చిదానంద, నాడిగేని మహదేవ్, ఐరన్ గల్ బసవరాజు, తెలుగు యువత హనుమంతు,కాకమ్మరామాంజి,వెంకటేష్, రాజు,నారా లోకేష్ పౌండేషన్ అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ సీఎం పీఠంపై 'మిస్టర్ క్లీన్'



పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీ స్పష్టమైన ఆధిక్యంతో దూసుకెళ్తోంది. ప్రతిపక్షాలను చీపురుతో ఊడ్చిపారేస్తోంది. ప్రతిపక్షాలు ఆప్ దరిదాపుల్లో కూడా కనిపించడం లేదు. ఆప్ అధ్యక్షుడు, సీఎం కేజ్రీవాల్ ముందు నుంచి కూడా పంజాబ్‌లో ఓ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తూ ఉన్నారు. సీఎం అభ్యర్థి విషయంలోనూ ఒంటెత్తు పోకడలకు పోకుండా, ప్రజలు నిర్ణయించిన వారే సీఎం అభ్యర్థి అంటూ తేల్చి చెప్పారు. చివరికి ప్రజలు భగవంత్ మాన్ వైపే మొగ్గు చూపారు. కేజ్రీవాల్ కూడా ఆయన్నే సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. ధూరీ నియోజకవర్గం నుంచి భగవంత్ మాన్ గెలుపొందారు కూడా. ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి దల్బీర్ సింగ్‌పై గెలుపొందారు.భగవంత్ మాన్.. అద్భుతమైన కమెడియన్‌గా ప్రజల్లో గుర్తింపు పొందారు. ఆ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, ఆప్‌లో చేరారు. రెండు సార్లు ఎంపీగా గెలుపొందారు. ఆయన్న పంజాబ్‌లో జుగ్నూ అంటూ ముద్దుగా పిలుచుకుంటారు. టీవీ షోల్లో కూడా పాల్గొన్నారు. 1973, అక్టోబర్ 17న ఆయన సంగరూర్ జిల్లాలో జన్మించారు. ఇంటర్మీడియట్ మాత్రమే చదువుకున్నారు. 1992 లో బీకాం చేయడానికి ఈయన ఉదమ్ సింగ్ గవర్నమెంట్ కాలేజీలో అడ్మిషన్ తీసుకున్నా? మధ్యలోనే ఆపేశారు. ఇంద్రప్రీత్ కౌర్‌ను వివాహం చేసుకున్నారు. ఎంపీగా గెలిచిన సంవత్సరం తర్వాత.. వీరిద్దరూ దూరం దూరంగానే వుంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈ ఇద్దరు పిల్లలూ తల్లి దగ్గరే వుంటున్నారు.భగవంత్ మాన్ సింగ్ మొదటి నుంచీ ఆప్‌లో లేరు. మొట్ట మొదట ఆయన రాజకీయం మన్‌ప్రీత్ సింగ్ బాదల్ పార్టీ అయిన పంజాబ్ పీపుల్స్ పార్టీ నుంచి ప్రారంభమైంది. 2012 లో ఈ పార్టీ నుంచే ఆయన అసెంబ్లీకి పోటీ చేసి, ఓడిపోయారు. అయితే.. కొన్ని రోజుల తర్వాత మన్‌ప్రీత్ సింగ్ కాంగ్రెస్‌లో చేరిపోయారు. భగవంత్ మాన్ ఆప్ వైపు మొగ్గు చూపారు.2014 నుంచి భగవంత్ మాన్ ఆప్‌లో కొనసాగుతున్నారు. సంగరూర్ నుంచి ఎంపీగా నిలబడి, గెలుపొందారు. దాదాపు 2 లక్షల పైచిలుకు ఓట్లతో విజయం దుందుభి మోగించారు. ఆప్‌లో సైలెంట్ వర్కర్‌గా గుర్తింపు పొందారు. సీఎం కేజ్రీవాల్‌కు నమ్మిన బంటుగా గుర్తింపు పొందారు. కేజ్రీవాల్ గీచిన గీతను దాటరని ప్రతీతి. అందరిపై అవినీతి ఆరోపణలు వచ్చినా? భగవంత్ మాన్‌పై మాత్రం ఒక్క అవినీతి ఆరోపణ రాలేదు. ఆప్‌లో ఆయన్ను అందరూ మిస్టర్ క్లీన్ అంటుంటారు.


VISION BHARATH REPORTER
విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE:
9494498787,9440232308.

# సంపాదకీయం

శుక్రవారం 11 మార్చి 2022

## తటస్థ వైఖరితో భారత్

విదేశీ దౌత్య వ్యవహారాల్లో భారత్ వ్యవహరిస్తున్న తీరుపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని అంతర్జాతీయ సమాజం ఖండిస్తున్నా భారత్ మాత్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. పలు దేశాల నుంచి ఒత్తిళ్లు, విజ్ఞప్తులు వచ్చినా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ తటస్థ వైఖరి కొనసాగిస్తోంది. మరి, రష్యా విషయంలో భారత్ సానుకూల దృక్పథంతో ఉండటానికి కారణమేంటి..? రష్యా గతంలో మనకు అండగా నిలిచిన సందర్భాలేంటి..? ఉక్రెయిన్‌తో మన మైత్రి ఎలా ఉందో ఓసారి చూద్దాం.. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం విషయంలో భారత్ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం లేదు.. ఆచితూచి ముందుకు కదులుతోంది. అంతర్జాతీయంగా వచ్చిన ఒత్తిళ్లు, వినతులకు తలొగ్గకుండా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అందుకే రష్యాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలపై ఓటింగ్‌లో పాల్గొనకుండా భారత్ దూరంగా ఉంది. మాస్కోతో ఉన్న చిరకాల స్నేహాన్ని చెదరనీయకుండా శాంతి చర్చలే సమస్యకు పరిష్కారమని భారత్ తేల్చి చెప్పింది.దౌత్యమార్గాల ద్వారానే ఇరు దేశాలూ ప్రస్తుత పరిస్థితుల్ని చక్కదిద్దుకోవాలని హితవుపలుకుతోంది. ఉక్రెయిన్‌పై మాస్కో దండయాత్రకు వ్యతిరేకంగా రష్యా, బెలారస్‌లపై అమెరికా మిత్రపక్షాలు.. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో తీర్మానాలను ప్రవేశపెట్టాయి. దీనికి సంబంధించి పలుమార్లు ఓటింగ్ నిర్వహించినా భారత్ ఏవైపూ మద్దతు తెలపకుండా తటస్థ వైఖరితో ఉండిపోయింది. అమెరికాతో పాటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యాకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిలో ఓటు వేయాలని.. మాస్కోపై ఆంక్షలు విధించాలని విజ్ఞప్తి చేసినా భారత్ మాత్రం తమ దేశ ప్రయోజనాలకే కట్టుబడి నిర్ణయం తీసుకుంది.రష్యా ? ఉక్రెయిన్ సంక్షోభంలో భారత్ స్పష్టమైన వైఖరితో ఉంది. ఉక్రెయిన్- రష్యా యుద్ధంపై తటస్థంగా వ్యవహరిస్తున్న భారత్.. ఎవరికీ ప్రత్యక్షంగా మద్దతు ఇవ్వడం లేదు. ఇరుపక్షాలు శాంతియుత మార్గాన్ని పాటించాలని కోరుతోంది. ఐక్యరాజ్య సమితిలో రష్యాకు వ్యతిరేకంగా జరిగిన ఓటింగ్?కు భారత్ మరోసారి దూరమైంది. రష్యాకు వ్యతిరేకంగా ఐరాస జనరల్ అసెంబ్లీలో నిర్వహించిన ఓటింగ్?లో 141 దేశాలు మద్దతు పలికాయి. 5 దేశాలు వ్యతిరేకించాయి. భారత్ సహా 35 దేశాలు ఓటింగ్?కు పూర్తిగా దూరంగా ఉన్నాయి.భారత్‌కు రష్యాతో "మైత్రి" ఉంది. దాని పొరుగున ఉన్న చైనాతో ప్రాదేశిక వివాదాలు ఉన్నాయి. అమెరికా దౌత్యవేత్త అతుల్ కేషప్, యునైటెడ్ స్టేట్స్‌లో అనేకమంది విధానానికి దూరంగా ఉన్నారనే ప్రశ్నకు సమాధానంగా యుఎస్ ప్రతినిధుల సభ నిర్వహించిన ఇండియా-పసిఫిక్‌పై కాంగ్రెస్ విచారణలో అన్నారు.రష్యా ప్రయోజనాలపై అమెరికా .. ఇతర దేశాలు విధించే ఆంక్షల ద్వారా భారతదేశం ఎలా నావిగేట్ చేయగలదని అడిగినప్పుడు.. దేశానికి ఏది మంచిదో దాని ఆధారంగా భారతదేశం తన స్వంత నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, అయితే అమెరికా.. భారతదేశం దానిని కొనసాగించాలని కేశప్ వెల్లడించారు. ఉక్రెయిన్ సంక్షోభం నుంచి బలంగా బయటపడేందుకు పరస్పరం చర్చించుకుంటే బెటర్ అంటూ వెల్లడించారు.ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రపై భారతదేశం యొక్క తటస్థ వైఖరి అమెరికాలో ప్రధాన చర్చనీయాంశంగా ఉద్భవించింది. ఐక్యరాజ్య సమితిలో రష్యాకు వ్యతిరేకంగా తీర్మానాలపై ఓటింగ్‌కు దూరంగా ఉండడాన్ని ఎంచుకున్నందుకు రిపబ్లికన్లు.. డెమొక్రాట్‌లు ఇద్దరూ జూ చట్టసభల నుంచి భారత్ తీరుపై విమర్శలు గుప్పించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో ఒకటి .. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో ఒకటి ? ఉక్రెయిన్‌కు సంబంధించిన విషయాలపై భారతదేశం నాలుగుసార్లు ఓటింగ్‌కు దూరంగా ఉంది. గత వారం. భారత్ తటస్థ వైఖరిపై అమెరికా తన అసంతృప్తిని చాలా స్పష్టంగా పేర్కొంది., మార్చి 2న ఉక్రెయిన్‌పై యుఎన్‌జిఎ ఓటు వేయడానికి ముందు.. యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ న్యూస్ వెబ్‌సైట్‌కు లీక్‌ని రూపొందించినట్లు కనిపించింది. భారతదేశం.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి వచ్చిన సహచరులకు ఉక్రెయిన్‌పై తమ తటస్థ వైఖరిని తెలియజేయమని జూ దౌత్యవేత్తలకు సూచించిన ఒక కేబుల్ వారిని "రష్యా శిబిరంలో" ఉన్నట్లుగా విమర్శించింది.వాస్తవానికి, ఆంక్షల చట్టం ద్వారా అమెరికా ప్రత్యర్థులను ఎదుర్కోవడం (సీఏఏటీఎ?సఏ) ప్రకారం? భారత్‌పై ఆంక్షలు విధించడం అత్యంత అర్థరహితంకానుందని రిపబ్లికన్ సెనేటర్ టెడ్ క్రుజ్ అధ్యక్షుడు జో బైడెన్‌ను హెచ్చరించారు. రష్యా నుంచి ఎస్-400 మిస్సైల్ రక్షణ వ్యవస్థను కొనుగోలు చేసినందుకుగాను భారత్‌పై ఆంక్షలు విధించేందుకు అమెరికా యోచిస్తున్నట్టు వచ్చిన వార్తల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని తప్పనిసరి పరిస్థితుల వల్లే ఐక్యరాజ్యసమితి భద్రతామండలి, సాధారణ సభలో రష్యాకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానాలపై జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైందని అమెరికా మాజీ విదేశ రాయబారి, యూఎస్ ఇండియా వాణిజ్యమండలి అధ్యక్షుడు అతుల్ కేశప్ చెప్పారు."ప్రతి సంక్షోభం ఒక అవకాశం.." ముఖ్యంగా విదేశాంగ విధానం, భౌగోళిక రాజకీయాలలో ఈ సూత్రం ఎప్పటికి వర్తిస్తుంది. ఉక్రెయిన్ సంక్షోభం భారతదేశానికి కొన్ని కఠినమైన విదేశాంగ విధాన ఎంచుకోవల్సి వచ్చింది. అయితే దాని స్వాతంత్ర్యం నుంచి దాని విదేశాంగ విధాన తర్కం వెనుక ఉన్న నైతికతను వివరించడానికి ఒక వేదిక కూడా ఉంది. వాస్తవానికి, చైనా-రష్యాలు చురుకుగా పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తున్న ప్రస్తుత భౌగోళిక రాజకీయ క్రమానికి భారతదేశం ఒకటి. ఇది రెండవ ప్రపంచ యుద్ధానంతర క్రమాన్ని రూపొందించడంలో పశ్చిమ దేశాల వలె పెట్టుబడి పెట్టింది.ఇది ప్రస్తుత విభజన రెండు వైపులా సంబంధాలను కలిగి ఉంది. ఓ వైపు భారత్‌కు రష్యా దృఢమైన స్నేహం.. జూతో సన్నిహిత వ్యూహాత్మక సంబంధాన్ని కలిగి ఉంది. నైతికత మూలాధారాలు చెక్కుచెదరకుండా భౌగోళిక రాజకీయాలలో భారతదేశానికి ఒక ముఖ్యమైన ప్లేయర్‌లా ఉద్భవించే అవకాశాన్ని కోల్పోతున్న తరుణం.రెండవ ప్రపంచ యుద్ధం.. అనేది 1939 నుండి 1945 వరకు ప్రపంచంలోని అనేక దేశాల నడుమ ఏక కాలంలో ఉమ్మడిగా, విడివిడిగా జరిగిన అనేక యుద్ధాల సమాహారం. దీనికి పూర్వ రంగంలో జరిగిన రెండు ప్రధాన సైనిక సంఘటనలు ఈ మహా యుద్ధానికి దారి తీశాయి. వాటిలో మొదటిది.. 1937లో మొదలయిన రెండవ చైనా-జపాన్ యుద్ధం. రెండవది, 1939లో జర్మనీ దేశం పోలాండ్ పై జరిపిన దాడి. రెండవ చైనా-జపాన్ యుద్ధం వివిధ ఆసియా దేశాల మధ్య యుద్ధానికి దారి తీస్తే.. జర్మనీచే పోలాండ్ పై దాడి ఐరోపా దేశాల మధ్య యుద్ధానికి కారణభూతమయింది. ఇది క్రమంగా ప్రపంచంలోని అనేక దేశాలు మిత్ర రాజ్యాలు, అక్ష రాజ్యాల పేరుతో రెండు ప్రధాన వైరి వర్గాలుగా మారి ఒక మహా సంగ్రామంలో తలపడేటట్లు చేసిందిఈ యుద్ధంలో పాల్గొన్న సైనికుల సంఖ్య సుమారు పది కోట్లు. ఇందులో పాల్గొన్న దేశాలు ఒక రకమయిన పరిపూర్ణ యుద్ధ పరిస్థితిని ఎదుర్కొన్నాయి . ఆకారణంగా ఆయా దేశాల ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక వనరులన్నింటినీ యుద్ధ ప్రయోజనాలకోసమే వాడవలసి వచ్చింది.అయితే స్వాతంత్ర్య పోరాటం చేస్తున్న నాయకులు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో శిథిలమైన బ్రిటిష్ సామ్రాజ్యం బలహీనతను ఉపయోగించుకోవడానికి నిరాకరించారు. బదులుగా, ఆసియాలో నాజీ వ్యతిరేక యుద్ధ ప్రయత్నాలకు భారతదేశం అగ్రగామిగా మారింది

# కర్నూలులో పోలీస్ దొంగ...

కర్నూలు, మార్చి 10, కంచె చేను మేసినట్లు ఉంది కర్నూలు జిల్లా పోలీసుల పరిస్థితి. అవును.. హంతకులను పట్టుకోవాల్సిన పోలీస్.. హంతకులు పారిపోయేందుకు సహకరించడమే కాకుండా హత్యకు వేసిన కుట్ర భాగస్వామ్యం అయ్యారనే ఆరోపణలు కూడా రావడం జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కలకలం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంలో కర్నూలు పోలీసులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కర్నూలు జిల్లా అవుకు పట్టణంలో హత్యకు గురైన సుమలత కేసులో ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ పాత్ర ఉందని తేలడం జిల్లా పోలీస్ వర్గాల్లో తీవ్ర సంచలనం రేపుతోంది. సుమలత హత్య కేసులో ప్రధాన నిందితులకు అవుకు పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బాబా ఫక్రుద్దీన్ సహకారం ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలడంతో పోలీసు వర్గాలు నిర్ఘాంత పోతున్నాయి.హత్యకు గురైన సుమలతతో బాబా ఫక్రుద్దీన్ సన్నిహితంగా ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది. అంతేకాక సుమలత హత్య కేసులో ప్రధాన నిందితురాలు బొడ్డు సుజాత తో కూడా ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ సంబంధాలు నేర్పినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో హత్యకు ప్రధాన కారకులైన బొడ్డు సుజాత, వసంత, రామకృష్ణ లను అరెస్టు చేశారు పోలీసులు. ఇక ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ పై కూడా కేసు నమోదైంది. పరారీలో ఉన్న బాబా ఫక్రుద్దీన్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.మండల కేంద్రం అవుకులోని కొత్త కాలువ కాలనీలో సుమలత తన ముగ్గురు పిల్లలతో కలిసి నివాసముంటుంది. గత ఐదు సంవత్సరాల క్రితం భర్త రాముడు చనిపోవడంతో పిల్లలతో కలిసి ఒంటరిగా జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలోనే ఇదే గ్రామానికి చెందిన సుజాతతో సుమలత కు పరిచయం ఏర్పడింది. అలా ఏర్పడిన స్నేహంతోనే సుమలత తన వద్ద ఉన్న రూ. 6 లక్షలు సుజాతకు అప్పుగా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక, సుమలత ఇంటికి ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ తరచూ వచ్చి వెళ్లేవాడని తెలుస్తోంది. అయితే, సుమలత మరొకరితో కూడా సన్నిహితంగా ఉన్నట్లు తెలుసుకున్న ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్.. అది జీర్ణించుకోలేకపోయాడు.ఇదే సమయంలో సుమలత స్నేహితురాలైన సుజాతతో ఫక్రుద్దీన్‌కు పరిచయం పెంచుకున్నాడు. సుజాతతో సన్నిహితంగా ఉంటూ సుమలతపై కక్ష పెంచుకున్నాడు. అయితే, సుమలతకు సుజాతకు మధ్య ఆర్థిక లావాదేవీలు ఉండడం, వారి మధ్య డబ్బు విషయంలో గొడవలు జరుగుతుండడంతో సుజాత.. సుమలతను అంతమొందించాలని పథకం వేసింది. హత్యకు పథకం వేసిన సుజాత తన తమ్ముడు రామకృష్ణ, వసంత లతో కలిసి బాబా ఫక్రుద్దీన్ సహకారం తీసుకున్నారు. హత్య చేసిన అనంతరం ఎలా తప్పించుకోవాలో పోలీస్ అయిన బాబా ఫక్రుద్దీన్ వారికి క్రిమినల్ బ్రెయిన్‌తో సలహాలు ఇచ్చారు. తనతో చనువుగా ఉన్న సుమలత ఇతరులతో చనువుగా ఉండటాన్ని జీర్ణించుకోలేని ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ సుజాత ముసుగులో సుమలతను అంతమొందించేట్లు పథకం రచించాడు.ఇదిలాఉంటే.. 6 లక్షలు అప్పుగా తీసుకున్న సుజాతను డబ్బు తిరిగి చెల్లించాలని సుమలత ఒత్తిడి చేస్తూ వచ్చింది. దాంతో ఎలాగైనా సుమలతను అంతమొందిస్తే తనకు డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉండదని సుజాత పథకం వేసింది. ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ సలహాలు, సూచనల మేరకు జనవరి 16న అర్ధరాత్రి నిద్రలో ఉన్న సుమలతను అత్యంత దారుణంగా నరికి చంపారు. అనంతరం హత్య నుండి బయటపడేందుకు మృత దేహం చుట్టూ కారంపొడి చల్లడం, పోలీసులకు ఎటువంటి సాక్ష్యాధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని పక్కనే ఉన్న కాలువలో పడేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసుల ఇన్వెస్టిగేషన్‌లో సంచలన విషయాలు బయటపడ్డాయి. సుమలతకు, సుజాతకు మధ్య ఉన్న సబంధాన్ని ఆరా తీశారు పోలీసులు. వీరి మధ్య ఆర్థిక లావాదేవీలతో పాటు అక్రమ సంబంధాలకు సంబంధించి అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్‌కు హత్యకు గురైన సుమలతతో పాటు సుజాతతో కూడా సంబంధం ఉన్నట్లు పోలీసుల ఇన్వెస్టిగేషన్‌లో బయటపడింది. సుమలత హత్యకు ముందు ప్రధాన నిందితురాలైన సుజాతతో బాబా ఫక్రుద్దీన్ జరిపిన ఫోన్ సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. దీంతో వాస్తవాలు వెలుగులోకి రావడంతో పోలీసులు ఎక్కడ అరెస్టు చేస్తారోనని భయపడిన ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్.. పరారయ్యాడు. పరారీలో ఉన్న బాబా ఫక్రుద్దీన్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.ఆమె చరిత్ర అంతా ఇంతా కాదు.. కాగా, ఒక ఏఎస్ఐ.. మహిళతో వివాహేతర సంబంధాలు నేరిపి హత్య కేసులో ఇరుక్కోవడం పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక సుమలత హత్య కేసులో ప్రధాన నిందితురాలైన సుజాతకు గతంలో పలు నేరాలతో సంబంధాలు ఉన్నాయని తేలింది. పోలీస్ స్టేషన్లో సుజాతపై కేసులు కూడా ఉన్నాయి. సుజాత తన భర్త హత్య కేసుతో పాటు, న్యాయవాది బసవరాజు హత్య కేసులో ప్రధాన నిందితురాలుగా ఉంది.

# లైవ్ లో పరకామణి

తిరుమల, మార్చి 10, తిరుమల శ్రీవారికి భక్తులు హుండీలో సమర్పించే కానుకల లెక్కింపు టీటీడీ టెక్నాలజీని వాడబడుతోంది. అత్యాధునిక పరకామణి భవనాన్ని త్వరలోనే అందుబాటులోకి తీసుకురానుంది. తిరుమలలోని అన్న ప్రసాద కేంద్రానికి ఎదురుగా కొత్త పరకామణి నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయబోతోంది. భక్తులు కానుకల లెక్కింపు ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్ ప్రూఫ్ అద్దాలను అమర్చనుంది టీటీడీ. నాణేల లెక్కింపు సమస్య ను అధిగమించేందుకు టెక్నాలజీని వాడుతోంది. అత్యాధునిక యంత్రాలను కొత్త పరకామణికి అందుబాటులో తీసుకురానుంది. ఇప్పటిదాకా శ్రీవారి ఆలయంలోని గర్భ గుడి వెనుక ప్రాకారంలో ఉన్న పరకామణి కానుకల లెక్కింపు ఇబ్బందిగా మారడంతో టీటీడీ కొత్త ఆలోచనకు తెర తీసింది. వెంకన్న దర్శనం కోసం వచ్చే భక్తులు సమర్పించే ముడుపులు హుండీ ద్వారా టిటిడి కి ఆదాయం సమకూరుతుండగా కోట్లాది రూపాయల నోట్లు, నాణ్యాలు లెకింపు లో సిబ్బంది ఇబ్బంది పడుతుండటంతో టీటీడీ 10 కోట్ల రూపాయలతో పరకామణి సిద్ధం చేస్తోంది.భక్తులు సమర్పించే కానుకలతో రోజుకు 9 నుంచి 13సార్లు నిండుతున్న హుండీలోని కానుకలను పరకామణి లెక్కించే సిబ్బంది నోట్లు, నాణేలు, విదేశీ కరెన్సీని వేరు చేసి లెక్కిస్తారు. సూర్య గ్రహణం, చంద్ర గ్రహణం రోజుల్లో మినహా మిగిలిన అన్నీ రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు హుండీ లెక్కింపు జరుగుతోంది. హుండీ లెక్కింపులో టీటీడీ సిబ్బంది, వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులతోపాటు పరకామణి సేవలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు టీటీడీ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకుని హుండీ లెక్కింపులో పాల్గొనే అవకాశం ఉంది. ఇలా 250 మందికి పైగా రోజూ రెండు షిఫ్టుల్లో పరకామణిలో హుండీ లెక్కింపులో పాల్గొంటారు. దీంతో ప్రస్తుతం ఉన్న పరకామణి సిబ్బందికి అనువుగా లేకపోవడం, కానుకల లెక్కింపు ఆలస్యంగా సాగుతుండడం.. గాలి వెలుతురు ఇబ్బందిగా ఉండటంపై ఇబ్బందిగా మారుతోంది.దీంతో టీటీడీ పాలక మండలి పరకామణి సమస్యలను పరిష్కరించేందుకు పరకామణిని ఆలయం బయటకు తీసుకురావాలని నిర్ణయించింది. 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గత ఏడాది ఆగస్టులో శంకుస్థాపన చేసింది టీటీడీ కొత్త పరకామణి ని బెంగళూరుకు చెందిన మురళీకృష్ణ అనే దాత విరాళంతో నిర్మిస్తోంది. 14,962 చదరపు అడుగుల్లో పరకామణి భవనాన్ని నిర్మిస్తున్న టీటీడీ ఈ ఏడాది జూన్ లోపు పూర్తి చేయనుంది. 4 బ్లాకుల్లో కొత్త పరకామణి నిర్మాణం జరుగుతుండగా అందులోనూ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ, సిబ్బంది, వెయిటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను డోనార్ సెల్ వెయిటింగ్ హాల్ ను నిర్మిస్తోంది.బ్యాంకుల్లో ఉపాధి చేసే పరకామణి సొమ్మును భద్రపరిచేందుకు 10 స్ట్రాంగ్ రూమ్ లను అందుబాటులోకి తీసుకుని రానుంది. జర్మనీ టెక్నాలజీతో తయారు చేసిన రెండు యంత్రాలను నాణేల లెక్కింపుకు ప్యాకింగ్ కోసం ఏర్పాటు చేయనున్న టీటీడీ 2.80 కోట్ల రూపాయలతో ఈ రెండు యంత్రాల కొనుగోలుకు సంబంధించిన టెండర్లను కూడా ఆమోదించింది.హుండీ లెక్కింపును భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్ ప్రూఫ్ అద్దాలను పరకామణి భవనానికి అమర్చబునడగా భవనం చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనుంది. ఆలయం నుంచి హుండీ గంగాళాలను టవర్ క్రేన్ల సాయంతో వెలపలకు తీసుకొచ్చి బ్యాటరీ వాహనాల ద్వారా కొత్త పరకామణి భవనానికి చేరవేసేలా ప్రణాళికలు రూపొందించింది.

## మంత్రిగారి ఉంగరంపై వైఎస్ ఫోటోలు

తిరుపతి, మార్చి 10,ఇప్పుడు ఆయన కుడిచేతి వేలికున్న ఉంగరం.. రాజకీయంగా హాట్ టాపిక్ అవుతోంది. అదేమైనా దేవుడి ఉంగరమా? అంటే అస్సలు కాదు. కానీ, అదంటే ఆయనకు ఎంతో స్పెషల్. ఈ ఉంగరంలో రెండు ఫొటోలు ఉన్నాయి. ఒకటి సీఎం జగన్మోహన్ రెడ్డిదైతే.. మరొకటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదిమూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నారాయణస్వామిని.. జగన్ సీఎం అయ్యాక ఉప ముఖ్యమంత్రి పదవి వరించింది. అందుకే, తన భక్తిని ఇలా చాటుకునే ప్రయత్నంచేస్తున్నారు నారాయణస్వామి. ఇలా, ఈ ఇద్దరు నేతలతో కూడిన బంగారు రింగు తయారీలో అడుగడుగునా.. తమిళనాడు కల్చర్‌ని ఫాలో అయ్యారాయన. అయితే, ఎందుకిలా ఉంగరంతో భక్తి చాటుకున్నారనే చర్చ కూడా జరుగుతోంది. తమిళనాడు బార్డర్‌లో ఉండే ఈ ఏరియా చాలా ప్రత్యేకమైంది. అందుకే, అక్కణ్నుంచి ఎన్నికైన నారాయణస్వామికి కూడా రాజకీయంగా ప్రత్యేకత ఉంది. చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణ స్వామి.జగన్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు దాటిపోయింది. కాబట్టి, కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. తనకు పదవీ గండం ఉందేమోనన్న భయంతోనే నారాయణస్వామి ఇలా ఉంగరంతో భక్తి చాటుతున్నారా? లేక వైఎస్ కుటుంబంపై అభిమానాన్ని ఈవిధంగా చాటుకుంటున్నారా? అనే చర్చ జరుగుతోంది. అయితే, తమిళనాడు కల్చర్‌ను ఎక్కువగా ఫాలో అయ్యే నారాయణస్వామి.. అదృష్టం వరిస్తుందనే నమ్మకంతోనే ఇలా ఉంగరం చేయించుకుని ఉంటారనే వారూ ఉన్నారు. బార్డర్‌లో ఉండే తన నియోజకవర్గంలో ఎక్కువగా.. తమిళ సంస్కృతిని పాటించే జనం ఉంటారు. వారిని ఆకట్టుకోవడంలో ఇదీ భాగమనే అభిప్రాయమూ ఉంది.తనకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించిన ఇద్దరు నేతల్ని దేవుళ్లలా భావిస్తున్నారట నారాయణస్వామి . అందుకే, ఉదయం నిద్రలేవగానే, వారి దర్శనం చేసుకునేలా ఫొటోలతో ఈ రింగు చేయించుకున్నారట. మరి, ఈ స్వామిభక్తి నారాయణ స్వామి పదవిని కాపాడుతుందా? లేదా? అనేది మరికొన్ని రోజుల్లో కేబినెట్ పునర్ వ్యవస్థీకరణతో తేలిపోతుంది.

# 7 కిలోమీటర్ల తారు రోడ్డు ఆధునీకరణకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీకారం

నెల్లూరు, (మార్చి 10 గురువారం). నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని ఇరగాలమ్మ దేవస్థానం నుండి 7 కిలోమీటర్ల తారు రోడ్డు ఆధునీకరణకు పొట్టేపాలెం వరకు 6 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులకు 41వ డివిజన్, ఇరగాలమ్మ సెంటర్ వద్ద నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి మరియు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంఛార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెలాఖరు లోపు గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని దెబతిన్న రహదారులన్నిటిని ఆధునీకరించి, ప్రజలకు ప్రయాణ కష్టాలు తీరుస్తామని, పూర్తైన తరువాత ,ములుముడి తాటిపర్తి రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని అని అన్నారు. వీలైనంత త్వరగా ఆ రోడ్డును కూడా పూర్తిచేస్తాం అని తెలిపారు. అదేవిధంగా ఈ మెయిన్ రోడ్డులే కాకుండా చాలా కాలనీలలో దెబ్బతిన్న రోడ్లకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నెల్లూరు రూరల్ లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగానే రోడ్లన్నింటిని ఆధునీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నందున నిధులను సమీకరించుకొని, రోడ్లను ఆధునీకరించడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరం అని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజల ప్రయోజనాలే మాకు ముఖ్యమని, వారి అవస్థలను తీర్చడానికి కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి రహదారుల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టామని, అతి త్వరలో ఈ రోడ్లని ప్రజల సౌకర్యార్థం పూర్తిచేస్తాం అని భరోసా



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర రావు, 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకులు మిద్దె మురళీ కృష్ణా యాదవ్, నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ ఇందుపూరు శ్రీనివాస రెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, నెల్లూరు రూరల్ మండల ఉపాదక్షుడు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, స్థానిక వైయస్సార్ సిపి నాయకులు అద్దంకి కృష్ణ, బెల్లాన్ని మధుసూదన్ రావు, సునీల్ రెడ్డి, కె.పి.ఎన్. ప్రసాద్.

## టీడీపీ ఎమ్మెల్యేల నిరసన

అమరావతి నిరుద్యోగుల్ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోసాగించారంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. కాంట్రాక్టు ఉద్యోగుల్ని వెంటనే రెగ్యులరైజ్ చేసి ఖాళీలను భర్తీ చేయాలంటూ నినాదాలు చేశారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం నుంచి అసెంబ్లీకి టీడీపీ శాసనసభాపక్షం నిరసన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా టీడీపీ శాసనసభ పక్ష ఉపనేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ... ఉద్యోగాల కల్పనలో తెలంగాణను చూసైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యగా నిరుద్యోగం ఉందని తెలిపారు. నిరుద్యోగం తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి మోసాగించారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో 90 వేల పోస్టులు భర్తీ చేస్తే ఏపీలో ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని వ్యాఖ్యలుచేశారు. పదవీ విరమణ చేసిన వారి పోస్టులు కూడా భర్తీ చేయట్లేదని మండిపడ్డారు. గుడ్డి ప్రభుత్వం వల్ల నిరుద్యోగులు రోడ్డున పడుతున్నారని తెలిపారు. ఆదాయం పెరిగిందంటున్న ప్రభుత్వం... ఉద్యోగాల భర్తీ ఎందుకు చేపట్టట్లేదని గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రశ్నించారు.

# చంద్రబాబు రాలేదు కదా? ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకొచ్చారు..?

విజయవాడ, మార్చి 10, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభమైంది? ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి చర్చనుప్రారంభించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన మాట్లాడుతూ.. కరోనా సమయంలో కూడా ఆర్థిక ప్రగతి బాగానే ఉందన్నారు.. కరోనా సమయంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు కూడా అందించామని.. పేదరికాన్ని తగ్గించాలంటే విద్యతోనే సాధ్యం.. అందుకే విద్యకే అధిక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు.. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకం కూడా లేదంటే ఆయన పరిపాలనేంటో అర్థమవుతోందని ఎద్దేవా చేసిన ఆయన.. కుప్పం ఫలితం చర్చకు రాకుండా ఉండేందుకు నాడు సభలో చంద్రబాబు ఏదో డ్రామా ఆడారని.. చంద్రబాబు 20 నిమిషాలు ఏడ్చినా.. ఓదర్చడానికి ఎవ్వరూ ముందుకు రాలేదంటే.. డ్రామా కాక మరేంటీ? అని ప్రశ్నించారు శ్రీకాంత్‌రెడ్డి.ఇక, గవర్నర్ ప్రసంగం సందర్భంగా టీడీపీ సభలో విపరీతమైన గందరగోళం సృష్టించిందని మండిపడ్డారు వైసీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు.. పోడియం వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేశారని.. ప్రతిపక్ష సభ్యులకు.. పోడియానికి మధ్య మార్షల్స్ దడికట్టుకుని నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.. ప్రతిపక్షానికి ఓ దశ దిశ ఉందా..? అంటూ ప్రశ్నించిన ఆయన.. ప్రతిపక్షానికి బుర్ర పోయింది.. ఎందుకు పోయిందో నాకు తెలీదని సెటైర్లు వేశారు. టీడీపీకి 160 సీట్లు కాదు.. ఆరు సీట్లు కూడా రావని జోస్యం చెప్పిన అంబటి రాంబాబు? జగన్ ఓడించడం ప్రతిపక్షానికి సాధ్యం కాదన్నారు.. ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభ అని ప్రకటనలు చేశారు.. వాళ్ల నాయకుడు రాలేదు కదా..? ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకొచ్చారు..? చంద్రబాబుకు బాధేస్తే.. ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఎందుకు బాధ కలగలేదు..? అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఏడుపు బూటకమని ఆ పార్టీ ఎమ్మెల్యేలకే తెలుసు.. అందుకే టీడీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చారని వ్యాఖ్యానించిన అంబటి.. నాడు జగన్ సభను బాయ్ కాట్ చేసి వెళ్లిన తర్వాత.. జగన్ సైనికులం మేం రాలేదని గుర్తుచేసుకున్నారు అంబటి రాంబాబు.

## కెసిఆర్ కు ఏపీ నిరుద్యోగ జేఏసీ పాలాభిషేకం

విశాఖపట్నం తెలంగాణాలో 91,142 ఉద్యోగాల భర్తీకి సిద్ధం చేసిన కెసిఆర్, 80,039 ఉద్యోగాలుకు నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధం చేసి మరియు 11,103 కాంట్రాక్టు ఉద్యోగాలు ను రెగ్యులరైస్ కు సిద్ధం చేసిన కెసిఆర్ ను విశాఖ పబ్లిక్ లైబ్రరీ వద్ద పాలాభిషేకం చేసి అభినందించిన ఏపీ నిరుద్యోగ ఐకాస రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మహేష్. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి గారు పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం 2,32,000 ఉద్యోగ ఖాళీలను, వయోపరిమితి 47 సంవత్సరాలకు పెంచి ,తక్షణమే భర్తీ చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలుకు తగ్గించాలని ,లేనిపక్షంలో నిరుద్యోగులు నష్టపోతారని ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకాస రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మహేష్, ఉపాధ్యక్షుడు విజయ రఘునాథ బట్ల, వాసుపల్లి రాంబాబు, అక్కబత్తుల గిరీష్, సనపల తిరుపతి రావు, రూపా,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఆగని జిల్లాల సెగ

విజయవాడ, మార్చి 10,జిల్లాల విభజన ఆ నియోజకవర్గంలో అధికారపార్టీ నేతల మధ్య విభేదాలు తెచ్చిపెట్టింది. జిల్లా కేంద్రం కోసం జరుగుతున్న ఉద్యమాలు? ఇంకెక్కడో ప్రకంపనలు తీసుకొస్తున్నాయి. సరికొత్త వివాదాలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో అంచనా వేయలేకపోతున్నారట స్థానిక నేతలు.జిల్లాల విభజన ప్రక్రియ కడప జిల్లా రాజంపేటలోని రాజకీయపక్షాల మధ్య చిచ్చుపెట్టింది. ఇప్పటి దాకా రెవిన్యూ డివిజన్‌గా ఉన్న రాజంపేటను జిల్లాగా కాకుండా అన్నమయ్య జిల్లా పేరుతో ఎవరూ ఊహించని విధంగా ప్రతిపాదించారు. కొత్త జిల్లాకు రాయచోటి జిల్లా కేంద్రం. ఈ ప్రతిపాదనలు తెలియగానే రాజంపేటలో రాజకీయం వేడెక్కింది. అందులో ముందుగా గొంతెత్తింది వైసీపీ నేతలే. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని సీఎం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తిరుగుబావుటా ఎగరేశారు వైసీపీ నాయకులు. కొందరు తమ ఆవేదనను సెల్ఫీల రూపంలో విడుదల చేశారు. ఇంకొందరు రాజీనామా చేస్తామని ప్రతిజ్ఞలు చేశారు. తగ్గితే వెనకబడిపోతాం అనుకున్నారో ఏమో.. వైసీపీ నియోజకవర్గ నేతలు పోటాపోటీగా రంగంలోకి దిగి జిల్లా కేంద్రం కోసం ఉద్యమం చేపట్టారు.జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వర్గీయులు పోటాపోటీగా మొదట ఉద్యమం చేపట్టారు. ఇతర పార్టీలతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి చిన్నాన్న కుమారుడు మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధిపత్యం కనిపించడంతో అమర్‌నాథ్‌రెడ్డి వర్గం మెల్లగా జారుకుందట. ఉద్యమం పీక్‌లో ఉన్న సమయంలో జిల్లా సాధన కోసం ఎమ్మెల్యే తన సోదరుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారనే విమర్శలు పెరిగాయి. ఇంతలో రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని అమర్‌నాథ్‌రెడ్డి వర్గం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది.రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలన్న ఉద్యమానికి ఎమ్మెల్యే మేడా వర్గీయులు దూరంగా ఉంటున్నారట. కలెక్టర్‌ను కలిసి రాజంపేట జిల్లా ఏర్పాటును పరిశీలించాలని కోరినట్టు సమాచారం. ఈ డిమాండ్‌పై అమర్‌నాథ్‌రెడ్డి పెదవి విప్పడం లేదు. దీంతో కొత్త జిల్లాల ఏర్పాటుపై పార్టీ అధిష్ఠానం నిర్ణయానికే జడ్పీ ఛైర్మన్ కట్టుబడినట్టుగా ప్రచారం జరుగుతోంది. వైసీపీలో జరుగుతున్న ఈ ఆధిపత్య రాజకీయాలను గమనించిన ఏంఅ.. అధికారపార్టీని తప్పించి మిగిలిన పక్షాలతో కలిసి ఉద్యమాలు చేస్తోంది.ఈ సమస్య వేడిమీద ఉన్న సమయంలోనే ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఆయన సోదరుడు మేడా రఘునాథరెడ్డి, జడ్పీ ఛైర్మన్ అమరనాథ్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు సీఎం జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో ఏం అంశాలపై చర్చ జరిగిందో ఏమో కానీ జిల్లా కేంద్రం కోసం చేపట్టిన ఆందోళనలను పోలీసుల సాయంతో కంట్రోల్ చేసే ప్రయత్నాలు మొదలయ్యాయి. జిల్లా ఇవ్వలేదన్న రాజంపేట వాసుల నిరసనలపై నాయకులు లోకల్ నేతలు ఏం చెప్పారో ఏమో భవిష్యత్‌లో ఏం అవుతుందో అనే చర్చ జరుగుతోంది. టీడీపీ నేత చంగలరాయుడు సారథ్యంలో ప్రస్తుతం రాజంపేట జిల్లా కోసం ఉద్యమం కొనసాగుతోంది. మరి.. అధికారపార్టీ నేతల మధ్య అంతరం తీసుకొచ్చిన ఈ ఎపిసోడ్‌కు ఎండ్‌కార్డు ఎలా పడుతుందో చూడాలి

# కొత్త జిల్లాల పై రౌండ్ టెబుల్ సమావేశం

విశాఖపట్నం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యం లో స్థానిక ప్రజాసంఘాలు గళాన్ని ఉధృతం చేస్తున్నా యి.తాజా పరిస్థితుల నేపథ్యంలో వెనుకబడిన ఉత్తరాంధ్రకు న్యాయం చేయాలనే డిమాండ్ తో విశాఖలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి విశాఖ రాజధానితోనే సాధ్యమని ఈ రౌండ్ టేబుల్ ద్వారా పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.రాజధానికి సకల సదుపాయాలు అన్నీ అర్హతలు ఉన్న విశాఖ రాజధానిగా కొనసాగితే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటుగా మౌళిక సదుపాయాల కల్పలో పురోగతి సాదించగలమని చెప్పారు.ఈ సమావేశంలో పాల్గొన్న పలు ఉద్యోగ సంఘాల నేతలు, కార్మిక నేతలు ఉత్తరాంధ్రకు జరుగుతున్న అన్యాయాన్ని ఏకరువు పెట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొ రేషన్ డైరెక్టర్,జీవీఎంసీ గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖ ఆర్థిక రాజధానిగా గుర్తింపు పొందిన స్టీల్ సిటీని ప్రజాప్రతినిధులు వారి స్వలాభం కోసం పావులుగా వాడుకున్నారని,స్థానికులుగా ఉంటూనే విశాఖను రాజధానిగా చేసేందుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విశాఖ వేదికగా రానున్న రోజుల్లో భారీ ప్రజా వేదికను ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీ నేతలని ఆహ్వానిస్తామని సభకు రాని ప్రజాప్రతినిధులను ప్రజలే తరిమి కడతారని హెచ్చరించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మండల నాయకులు

కౌతాళం మండల కేంద్రంలో లో శివప్ప కాలని డ్రైనేజీలు సి సి రోడ్డు లేక అస్తవ్యస్తంగా మారిందని గత కొన్ని రోజులుగా సచివాలయంలో మొరపెట్టుకున్నా పని జరగలేదని ఎన్నోసార్లు నాయకులకు తెలిపిన పని జరగలేదని కాలనీవాసులు వాపోయారు. ఎట్టకేలకు సర్పంచ్ పాల్ దినకర్ స్పందించి మండల నాయకులు దేశాయి కృష్ణ దృష్టికి తీసుకుని వెళ్లి మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే శివ కాలనీలో డ్రైనేజీ సిసి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. గురువారం శివప్ప కాలనీలో మరమ్మతులు చేపట్టగా కాలనీవాసులు సర్పంచ్ కు పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్

**అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాం సర్పంచ్ పాల్ దినకర్**

**కృతజ్ఞతలు తెలుపుకున్న కాలనీవాసులు**

మాట్లాడుతూ త్వరలో కాలనీ శివ కాలనీలో అభివృద్ధి చేస్తామని డ్రైనేజీ కాలువలు సిసి రోడ్లు వేసి అభివృద్ధికి నాంది పలుకుతుందని ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపిస్తామని కాలనీవాసులు సహకారం అందించాలని కోరారు.

# గతి శక్తి కార్యక్రమం

విశాఖపట్నం విశాఖ పోర్ట్ సాగరమాల కన్వెన్షన్ హాల్ లో గతిశక్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పోర్ట్ చైర్మన్ రామమోహన్ రావు,పలువురు పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.గతిశక్తి ధ్వారా మరింత ప్రగతి సాధించాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని పోర్టు చైర్మన్ రామమోహన్ రావు అన్నారు.11 ఇండస్ట్రియల్ , రెండు డిఫెన్స్ కారిడార్ లు ఏర్పాటు చేస్తున్నారని,200 ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయాలనేది లక్ష్యమని అన్నారు.గ్రామాల్లో సైతం ఇంటర్నెట్ కనెక్టివిటీ రావాలనేది కేంద్రం ఉద్దేశ్యమని,210 కోట్ల రూపాయల వ్యయంతో పోర్ట్ పొల్యూషన్ తగ్గించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.2023 మార్చి నాటికి క్రూన్ లైన్ అందుబాటులో ఉంటుందని,విశాఖను వచ్చే రెండేళ్ళలో వర్డ్ క్లాస్ పోర్టుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# 140 కిలోమీటర్ల నిరంతర పరుగు

అనపర్తి మార్చి 10 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి కి చెందిన పరుగుల వీరుడు రమేష్ సరికొత్త రికార్డ్ ను నెలకొల్పాడు. గతంలో 10 గంటల్లోనే 100 కిలోమీటర్లను పరుగు తీసి రికార్డ్ సృష్టించిన రమేష్... 160 కిలోమీటర్లు జాతీయ రికార్డు పై దృష్టి సారించాడు, దానిలో భాగంగానే 14 గంటల లోపు 140 కి.మీ పరుగు తీయాలని పూనుకున్నాడు, నిన్న సాయంత్రం ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, అనపర్తి శాసనసభ్యులు డాక్టర్. సత్తి సూర్యనారాయణ రెడ్డి జెండా ఊపి ఈ పరుగును ప్రారంభించారు.. స్థానిక అనపర్తి జి బి ఆర్ కళాశాల నుండి ప్రారంభమైన పరుగు కోరంగి మీదుగా యానం చేరుకుని తిరిగి అదే మార్గంలో మరల అనపర్తి జిబిఆర్ విద్యా సంస్థలకు ఈరోజు ఉదయం రమేష్ చేరుకున్నాడు. 140 కిలోమీటర్ల కు 14 గంటలు సమయం నిర్ణయించుకున్న రమేష్ నిర్ణీత సమయం కన్నా ముందే 13 గంటల సమయంలోనే 140 కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి సరికొత్త రికార్డ్ సృష్టించాడు. పరుగు ముగించి అనపర్తి చేరుకున్న రమేష్ ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, జిబిఆర్ విద్యాసంస్థల అధినేత కొండబాబు రమేష్ ను అభినందించారు. అనతికాలంలోనే 160 కిలోమీటర్ల నిరంతర పరుగుతీసి జాతీయ రికార్డు నెలకొల్పాలని వారు రమేష్ ను కోరారు.. ఈ సందర్భంగా జిబిఆర్ వాకర్స్ క్లబ్, యోగ క్లబ్ సభ్యులు, పలువురు ప్రముఖులు రమేష్ ను సత్కరించారు..

# ఎమ్మెల్యే టార్గెట్‌గా మావోయిస్టులు

విశాఖపట్టణం, మార్చి 10, విశాఖ జిల్లా పాడేరు అధికార పార్టీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి టార్గెట్‌గా మావోయిస్టులు రాసిన లేఖ కలకలం రేపుతోంది. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి లక్షలాది రూపాయలు తీసుకుని లాటరైట్ పేరుతో బాక్సైట్ తరలించేందుకు అనుమతి ఇచ్చారనేది ఆ లేఖలో ప్రధాన ఆరోపణఆరోపణ. వెంటనే మైనింగ్ ఆపి, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మన్యం వదిలి వెళ్లకపోతే కిడారు సర్వేశ్వరరావు, సివేరి సోమాలకు పట్టిన గతే పడుతుందని లేఖలో మావోయిస్టులు తీవ్ర హెచ్చరిక చేశారు. ఈ లేఖ ఫెయిర్ కాదని, దాని వెనుక టీడీపీ ప్రమేయం ఉందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కిడారికి మావోయిస్టులు ఇలాగే లేఖ రాసి, తర్వాత ఆయనను హత్య చేశారు. అయితే? మావోయిస్టు పార్టీ విశాఖ ఈస్ట్ డివిజన్ కమిటీ కార్యదర్శి అరుణ పేరుతో రాసిన లేఖపై పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్పందించిన తీరు ఆసక్తికరంగా మారింది. బాక్సయిట్ తవ్వకాలను ఎమ్మెల్యే స్వయంగా ప్రోత్సహిస్తున్నారని, వెంటనే దానిని ఆపి, మన్యం వదిలి పారిపోవాలని లేదంటే మాజీ ఎమ్మెల్యేలు కిడారు, సోమాలకు పట్టిన గతే పడుతుందని తీవ్ర హెచ్చరిక ఉన్న ఆ లేఖను ఎమ్మెల్యే చాలా ఈజీగా తీసుకున్నారు. అసలు అక్కడ మైనింగ్ జరగడం లేదని, బాక్సయిట్ తవ్వకాలకు తమ ప్రభుత్వం వ్యతిరేకమని, అలాంటప్పుడు ఆ లేఖకు అర్థం లేదంటున్నారు ఎమ్మెల్యే. ఆ లేఖ ఫెయిరా లేక దాని వెనుక టీడీపీ ప్రమేయం ఏమైనా ఉందేమోనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏమైనా కిడారి హత్య ఘటన మరచిపోకముందే హెచ్చరిక లేఖ రావడంపై నిఘా వర్గాలు దృష్టి సారించాయి.ఏజెన్సీ లో అధికార పార్టీ నేతలు, మావోయిస్టుల మధ్య ఎప్పుడూ కోల్డ్ వార్ నడుస్తూనే ఉంటుంది. ముఖ్యంగా మన్యంలో మైనింగ్ చేయకూడదన్నది మావోల విధానం. దాని ద్వారా అడవి బిడ్డల గూడు చెదిరిపోతుందని, అడవి అంతా కాలుష్యం అయిపోతుందని మావోలు చెబుతుంటారు. అందులోనూ విలువైన బాక్సైట్ ని తవ్వడానికి రకరకాల రూపాల్లో వస్తున్నారని, ఇలాంటి వారిని ప్రజా కోర్టులో శిక్షించడం తప్పదని హెచ్చరిస్తూ ఉంటుంది మావోయిస్టు పార్టీ. వీటితో పాటు స్థానిక అంశాల ఆధారంగా అధికారంలో ఉన్న నేతలు టార్గెట్ గా మావోల ప్రణాళికలు నిరంతరం సాగుతుంటాయి. తాజా లేఖ వెనుక టీడీపీ ప్రమేయం ఉందన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలు పొలిటికల్ హీట్‌కు కారణమయ్యాయి.గతంలో అరకు ఎమ్మెల్యేగా అప్పటి అధికార పార్టీ టీడీపీలో చేరిన తర్వాత కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమాల హత్య అనంతరం మావోయిస్టు ఈస్ట్ విశాఖ డివిజన్ కార్యదర్శి అరుణ పేరిట ఓ లేఖ విడుదలైంది. కిడారి, సోమాలు గిరిజన ద్రోహులుగా, బాక్సైట్ తవ్వకాల కోసం జిందాల్, రస్ అల్ ఖైమా, ఆన్ రాక్‌లకు ఏజెంట్లుగా మారారని, అందుకే వారిద్దర్నీ హతమార్చినట్లు లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా బాక్సైట్ తవ్వకాల కోసం ఇచ్చిన జీవోలను కొట్టివేయాలన్న డిమాండ్ కూడా మావోయిస్టులు చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో కిడారి హత్య తర్వాత అరకు పక్క నియోజకవర్గమైన పాడేరుకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి టార్గెట్‌గా మావోయిస్టు పార్టీ రాసిన లేఖ ఇప్పుడు కలకలం సృష్టిస్తోంది.మావోయిస్టుల లేఖలో ఆరోపణలను ఎమ్మెల్యే కొట్టిపారేశారు. లేఖలో ఆరోపణలు వాస్తవం కావని ఆమె టీడీపీపై అనుమానం వ్యక్తంచేశారు. అయితే.. వైసీపీ ఎమ్మెల్యే వాదనను టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ఖండించారు. మావోయిస్టుల లేఖతో టీడీపీకి సంబంధం ఏంటని ప్రశ్నించారు.

# వైకాపా టీడీపిల ఘర్షణ

శ్రీకాకుళం వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పలాస మండలం రేగులపాడులో ఈ ఘటన జరిగింది. టీడీపీ కార్యకర్తలపై రాళ్ళు, కర్రలతో వైసీపీ వర్గీయులు దాడి చేశారు. దాడిలో కుటుంబంలోని ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను ఎంపీ రామ్మోహన్ నాయుడు, గౌతు శిరీష పరామర్శించారు. బాధితుల ఫిర్యాదుతో కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బదిలీ పై వెల్లుతున్న సబ్ కలెక్టర్ కు విడ్కోలు

నంద్యాల నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పేయ్ ని తెలంగాణ కు బదిలీ చేశారు. అంతర్రాష్ట బదిలీల్లో భాగంగా కేంద్ర ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆమెను బదిలీ చేస్తూ బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఛత్తీస్ గడ్ కు చెందిన చాహత్ బాజ్ పేయ్ 2018 ఐఏఎస్ బ్యాచ్ అధికారిణి. ఆమెను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించగా పశ్చిమ గోదావరి జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకొని గతేడాది జూన్ 29 న నంద్యాల సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు. కొద్ది నెలల క్రితమే తెలంగాణ కేడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి వరుణ్ రెడ్డి ని వివాహం చేసుకున్నారు. సబ్ కలెక్టర్ నంద్యాల డివిజన్ పరిధిలో ప్రతి మండల రెవెన్యూ కార్యాలయం మరియు సచివాలయాలు ప్రతి రోజూ తనిఖీలు గావించే వారని పలువురు అధికారులు ఆమెను అభినందించారు. ఉత్తర్వులు వెలువడిన వెంటనే రెవెన్యూ అధికారులు తహశీల్దార్లు కలిసి సబ్ కలెక్టర్ కు విడ్కోలు సభ ఏర్పాటు చేసినారు . ఆమె స్థానంలో కోనేరు రంగారావు కమిటీ స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసులు ను ఇన్ చార్జ్ ఆర్డీవో గా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

# మొక్క కదా అని పీకేశారు..

**మనస్తాపంకు గురైన వృక్ష ప్రేమికుడు.**

**అజిత్ సింగ్ నగర్ పోలీసె స్టేషన్ లో ఫిర్యాదు**

విజయవాడ : మొక్క కదా అని పీకేస్తే.... అని మెగాస్టార్ చిరంజీవి ఈ డైలాగ్ చెపితే సినిమా హాళ్లలో ఫ్యాన్స్ గోల గోల చేశారు. అయితే ఈ డైలాగ్ కు సరిపోయేలా ఓ సంఘటన విజయవాడ నగరంలో జరిగింది. ఓ వ్యక్తి తాము మూడు నెలలుగా అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న మొక్క ను కొంతమంది గుర్తు తెలియని వాళ్ళు తొలగించారని పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. అతనెవరో కాదు. అజిత్ సింగ్ నగర్ కు చెందిన జాఫర్. ఇతను దాబా కొట్టుల్ సెంటర్ లో చెప్పుల దుకాణం నడుపుతుంటాడు. దాబాకొట్టుల్ సెంటర్ లో ఉన్న బస్టాపును అధికారులు తొలగించారు. దీంతో వందలాది మంది ఎండలో మాడిపోతున్నారు. ఇది చూసి జాఫర్ చలించిపోయారు. అసలే వేసవి వచ్చింది. బస్టాపు లేకపోయినా కనీసం మొక్కను పెంచి ప్రజలకు నీడనివ్వలనుకున్నారు. మూడు నెలల క్రితం మొక్క నాటారు. నీళ్లు పోస్తున్నారు. దానికి ఫెన్సింగ్ కూడా వేశారు. ఈ రోజు షాపుకు వచ్చిన జాఫర్, మొక్కకు నీళ్లు పోద్దామని భావించి, అక్కడకు వెళ్లి చూడగా మొక్క తొలగించి ఉంది. దీంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. కన్నేరుపెట్టుకున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న మొక్కను ఎవరో తొలగించారని బాధతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు అతని బాధను అర్థం చేసుకోకపోగా, ఇలాంటి ఫిర్యాదులు చేయకూడదు. వెళ్లి కార్పొరేషన్ కు ఫిర్యాదు చేయండి అని చెప్పడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఆ బాధను మీడియాతో పంచుకున్నాడు

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రుహుల్లా నామినేషన్ దాఖలు

వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎండీ రుహుల్లా గురువారం నాడు ఏపీ శాసనసభ ఉప కార్యదర్శి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మహ్మద్ కరీమున్నిసా హఠాన్మరణంతో ఖాళీ అయిన స్థానానికి శాసన సభ్యుల కోటాలో ప్రస్తుతం ఎన్నిక జరుగుతున్నది. అభ్యర్థి ఎండీ రుహుల్లా అల్లా సాక్షిగా ప్రమాణం చేసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పి.వి. సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణా రెడ్డి, ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ పి. గౌతంరెడ్డి పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలపై కమలం నజర్



హైదరాబాద్, మార్చి 10, (న్యూస్ పల్స్)యూపీని గెలిచింది. దేశాన్ని గెలిచినట్టే. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ బీజేపీ హవా కంటిన్యూ అయినట్టే.. అంటున్నారు. యూపీలో బీజేపీ ఈ రేంజ్‌లో గెలవడం అనూహ్యమే. కరోనా కాలంలో తీవ్రంగా ఇబ్బందిపడిన మెజార్టీ వలస కూలీలు యూపీకి చెందిన వారే. అయినా, బీజేపీకే అందలం. మూడు వ్యవసాయ చట్టాలు, రైతుల ఆందోళనల ప్రభావం ఎక్కడా కనిపించలేదు. అంటే, పంజాబ్ మినహా.. మోదీని–బీజేపీని ఉత్తరాది ఓటర్లు ఆదరించినట్టేగా? ఉత్తర ప్రదేశ్‌లో ఎవరు గెలిస్తే.. వారిదే ఢిల్లీ సింహాసనం అంటారు. ఎందుకంటే, యూపీలో 80 ఎంపీ సీట్లు ఉన్నాయి మరి. ప్రస్తుత అసెంబ్లీ ఫలితాలు చూస్తుంటే.. మరో రెండేళ్ల తర్వాత కూడా యూపీలో బీజేపీకి ఢోకా లేకపోవచ్చని అంటున్నారు. యూపీ సరే.. ఇక వాట్ నెక్స్? సౌత్ సంగతేంటి? అనే చర్చ అప్పుడే మొదలైపోయింది. మా నెక్స్ టార్గెట్ తెలుగు స్టేట్స్ అంటూ కేంద్రమంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వి సవాల్ కూడా విసిరారు. అవును, నిజమే. బీజేపీ తదుపరి లక్ష్యం ఏపీ, తెలంగాణనే అనడంలో సందేహం అవసరం లేదేమో. ఎందుకంటే.. ఉత్తరాధి పార్టీగా బీజేపీపై ఉన్న ముద్రను తొలగించుకునేందుకు కమలం పార్టీ ఎప్పటి నుంచో గట్టిగా ట్రై చేస్తోంది. కానీ, కర్ణాటక మినహా సౌత్‌లో అది సాధ్యపడటం లేదు. కేరళలో కాలు కూడా మోపలేకపోతోంది. తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు పాతుకుపోయి ఉన్నాయి. ఇక బీజేపీకి సౌత్‌లో కాస్తో కూస్తో ఆసక్తి, ఆదరణ ఉన్న రాష్ట్రాలు తెలుగు రాష్ట్రాలే. తెలంగాణలో ఇప్పటికే కమలనాథులు దూకుడు మీదున్నారు. వచ్చే ఎన్నికల్లోనే అధికారం చేపడతామంటూ ఢంకా బజాయిస్తున్నారు. బండి సంజయ్ నాయకత్వంలో కమలదళం.. కేసీఆర్‌పై దండయాత్ర చేస్తోంది. ఈటల చేరికతో మరింత బలం పెరిగింది. త్వరలోనే సీబీఐ, ఈడీ రైడ్స్‌తో కేసీఆర్ ఖేల్ ఖతం చేస్తామంటోంది. పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ఒక్కడే కమలం జైత్రయాత్రకు ఉన్న స్పీడ్ బ్రేకర్. కేసీఆర్‌ను పడగొట్టడం ఈజీనేమో కానీ.. ప్రస్తుతానికైతే రేవంత్–కాంగ్రెస్‌ను ఢీ కొట్టడం కాస్త కష్టమే. అయితే, అసలు తమ పోటీ కాంగ్రెస్‌తో కానేకాదని.. టీఆర్ఎస్–కేసీఆర్‌లే తమ టార్గెట్ అన్నట్టు కమలనాథులు దూసుకుపోతున్నారు. అయితే, నోరున్న లీడర్లు ఉన్నా.. ప్రజల్లో బీజేపీపై ఆకర్షణ, ఆసక్తి ఉన్నా.. అది ఓట్లుగా మలుచుకోవడం.. గెలుపు దిశగా చివరికంటూ నిలవడం.. అంత ఈజీ మాత్రం కాదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. బీజేపీకి తెలంగాణలో 119 స్థానాల్లో బలమైన ఎమ్మెల్యే అభ్యర్థులే లేరు. చివరి నిమిషంలో పక్క పార్టీల నుంచి గోడ దూకి వచ్చే నేతలకు టికెట్ ఇచ్చే కల్చర్ కాషాయం పార్టీది. అలాంటి పార్టీ సంస్థాగత లోటుపాట్లను సవరించుకుంటే.. ఈసారి కాకపోయినా వచ్చే సారికైనా తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమంటున్నారు. కమలనాథులు మాత్రం ఈసారి కేసీఆర్‌ను కొట్టడం.. తెలంగాణలో గెలవడం పక్కా అని ధీమాగా చెబుతున్నారు.ఇక, ఆంధ్రప్రదేశ్‌లో సీన్ పూర్తి రివర్స్. ఏపీలో అధికార పార్టీతో అంటకాగుతోంది బీజేపీ అనే విమర్శ ఉంది. జగన్‌రెడ్డి అంటే కసితో రగిలిపోతున్న జనసేనానితో స్నేహం చేస్తూనే.. అదే జగన్‌తో రహస్య స్నేహం నడిపిస్తున్నారు ఏపీ బీజేపీ పెద్దలు. వైసీపీపై పోరాటానికి బదులు.. ప్రతిపక్ష టీడీపీతోనే కయ్యానికి కాలుదున్నే స్వభావం కమలనాథులది. సోము వీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, జీవీఎల్‌లాంటి వాళ్లు జగన్‌తో సానుభూతితో ఉన్నారని.. ఫ్రెండ్లీ ఫైటింగ్ చేస్తుంటారని అందరికీ తెలిసిందే. అమరావతి ఉదంతం నుంచి.. మూడు రాజధానుల యవ్వారం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వరకూ.. కేంద్రం–బీజేపీ ఆంధ్రుల విషయంలో మొదటి నుంచీ అన్యాయంగానే ప్రవర్తిస్తోంది. పైగా అరాచక వైసీపీ పాలనకు అండగా నిలుస్తోందనే ఆరోపణ కూడా ఉంది. అడ్డగోలు అప్పులకు సహకరిస్తూ.. జగన్‌ను మోదీ కన్నబిడ్డలా చూసుకుంటున్నారంటూ స్వయానా ఆర్థికమంత్రి నిర్మలమ్మే సెలవియ్యడం అందుకు నిదర్శనం. సో.. ఎలా చూసినా.. బీజేపీ ఏపీలో సొంతంగా ఎదిగే ఉద్దేశ్యం మాత్రం లేనట్టే ఉంది. జనసేనకు కటీఫ్ చెప్పేసి.. పవన్ కల్యాణ్‌తో తెగదెంపులు చేసుకొని.. ఇవాళో, రేపో జగన్‌రెడ్డితో దోస్తానాకి.. వైసీపీతో అఫీసియల్‌గా అంటకాగేందుకు.. కమలం పార్టీ సిద్ధమవుతోందని టాక్. జగన్–వైసీపీతో మైత్రితో ఏపీలో పాగా వేయాలనేది బీజేపీ వ్యూహంలా కనిపిస్తోంది.మరి, తెలంగాణలో సీఎం కేసీఆర్‌పై సీబీఐ, ఈడీ రైడ్స్ చేయించేందుకు ఉత్సాహం చూపుతున్న కమలదళం.. అదే ఏపీ సీఎం జగన్ మెడకు ఉచ్చులా బిగుసుకున్నా సీబీఐ, ఈడీ కేసులను కాస్త మెలేస్తే సరిపోతుందిగా? చాలా సింపుల్ సొల్యూషన్‌గా! అలా చేయకుండా జగన్‌రెడ్డిని సేవ్ చేస్తూ.. కేసీఆర్‌పై కాలుదువ్వుతూ.. తెలంగాణలో ఇలా.. ఏపీలో అలా.. బీజేపీ ఎందుకలా?

# ఒంగోలు ఆర్టీసీ కార్గోలో గుట్కా ప్యాకెట్లు రవాణా

ప్రకాశం ఒంగోలు ఆర్టీసీ కార్గోలో గుట్కా ప్యాకెట్ల రవాణా కలకలం రేపుతోంది. కర్నూలు నుండి ఒంగోలుకు ఆర్టీసీ బస్సులో గుట్కా ప్యాకెట్లు పార్శిల్ చేసిన పృధ్వీ అనే వ్యక్తిని ఎస్ఈబీ అధికారులు పట్టుకున్నారు. దాదాపు 28 వేల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీసీలో గుట్కా ప్యాకెట్ల రవాణాపై ఎస్ఈబీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# సూదికొండలో జిల్లా అటవీ శాఖ అధికారి పర్యటన

**కొత్తగా వేసిన ప్లాంటేషన్స్ పరిశీలన**

గోకవరం,గోకవరం మండలం సూదికొండ అటవీప్రాంతంలో జిల్లా అటవీశాఖ అధికారి ఐకేవి రాజు పర్యటించారని సూదికొండ రేంజ్ అధికారి కరుణాకర్ తెలిపారు.. సూదికొండ అటవీప్రాంతంలో శిక్షణ పొందుతున్న ఉద్యోగుల తో మాట్లాడి, వారికి విలువైన సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.. అటవీప్రాంతంలో ఏ విధంగా తిరగాలి, ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టాలి అనే విషయాలను వివరించినట్లు చెప్పారు.. అలాగే గౌరగిమ్మి ప్రాంతంలో వేసిన ప్లాంటేషన్స్ ని పరిశీలించారని, క్షీణించిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు వేయాలని సూచించినట్లు తెలిపారు.. అటవీప్రాంతంలో ఎక్కడైనా మొక్కలు క్షీణిస్తే ఆ ప్రాంతంలో మళ్ళీ మొక్కలు అభివృద్ధి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో సూదికొండ అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు..

# అడవిలో గంజాయి పట్టివేత

**వాలమూరు వద్ద 57 ప్యాకెట్ల గంజాయి**

గోకవరం,అటవీప్రాంతంలో దాచిన గంజాయిని అధికారులు పట్టుకున్నారు.. ప్రధాన రహదారికి కొద్ది దూరంలో దాచిపెట్టిన గంజాయి ప్యాకెట్లను గుర్తించారు..57 ప్యాకెట్లు ఉండగా వాటిని మారేడిమిల్లి పోలీసులకు అప్పగించారు.. దీనికి సంబంధించిన వివరాలను వైల్డ్ లైఫ్ రేంజ్ అధికారి వర ప్రసాద్ తెలిపారు.. మారేడిమిల్లి నుండి వాలమూరు వైపు వైల్డ్ లైఫ్ డీఆర్వో వేణు గోపాల్ ఆధ్వర్యంలో వన్యప్రాణుల కోసం పరిశీలన కార్యక్రమం చేపట్టారు.. అధికారులు వెళ్తుండగా చెట్టు పక్క ప్యాకెట్లు ఉండటాన్ని గమనించి, వెళ్లి పరిశీలించారు.. అవి గంజాయి ప్యాకెట్లుగా గుర్తించి, మారేడిమిల్లి పోలీసులకు సమాచారం ఇవ్వగా, పోలీసులు వాటిని స్టేషన్ కి తరలించారు..గంజాయి ప్యాకెట్లు అక్కడికి ఎలా వచ్చాయి, ఎవరు తీసుకువచ్చారు అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు..

# గర్భిణీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేత

తుగ్గలి మండల కేంద్రమైన తుగ్గలి లో గల అంగన్వాడి రెండవ సబ్ సెంటర్ వైయస్సార్ నందు గర్భవతులకు మరియు బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను గురువారం రోజున అందజేశారు.రెండవ సబ్ సెంటర్ పరిధిలో గల 13 మంది బాలింతలకు మరియు 5 మంది గర్భవతులకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేసినట్లు అంగన్వాడీ టీచర్ జ్యోతి తెలియజేశారు.వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లలో భాగంగా ప్రతి ఒక్కరికి గుడ్లు, నూనె,జొన్నపిండి,చిక్కీలు,బెల్లం,పాలు,బియ్యం ఎండు ఖర్జూరం వంటి పోషక పదార్థాలను అందజేసినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సచివాలయ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పోషక పదార్థాలను వినియోగించి ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, మహిళా పోలీస్ శాంత కుమారి,వెల్ఫేర్ అసిస్టెంట్ పులి శేఖర్,ఆశ వర్కర్లు షకీనా, నాగమణి,గర్భవతులు మరియు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 125వ వర్ధంతి వేడుకలు

కర్నూలు (విభారె ప్రతినిధి):–స్థానిక బీ సీ భవన్ ఎదుట జ్యోతి రావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కేదార్ నాథ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కు భారదేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందాని తెలిపారు. ఈ దేశంలో స్త్రీకి విద్య నిషేధకాలంలో విద్యనభ్యసించిన మొట్టమొదటి మహిళ సావిత్రి బాయి పూలే అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలైన బహుజన పిల్లలకు విద్య నేర్పిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. భర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే సహకారంతో బాల బాలికలను చదివించాలని పాఠశాలు, హాస్టళ్లు, నిరాశ్రయులైన పిల్లలకు అనాధశ్రమాలను స్త్రీల అభివృద్ధి కొరకు మహిళా



సంఘాలు స్థాపించిన మొట్టమొదటి మహిళ సావిత్రి భాయ్ పూలే అని కొనియాడారు. బహుజన పిల్లలే తన పిల్లలుగా భావించి పిల్లలే వద్దనుకున్న మహోన్నత మాతృమూర్తి. నేడు మహిళలు చదువుకుంటూ, ఉద్యోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో రానిస్తున్నారంటే అది కేవలం చదువుల తల్లి సావిత్రి భాయ్ పెట్టిన భిక్షే. కనిపించని అసత్య ప్రతి రూపం సరస్వతి దేవి. "సరస్వతి దేవి ఎవడికైనా ఏనాడైనా చదువు చెప్పిందా" మరి అలాంటి సత్యదూరమైన సరస్వతి ఫోటోలు అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఉంటాయి గానీ మనకు విద్యనందించిన సావిత్రి భాయ్ పూలే ఫొటోస్ ఎక్కడా కనిపించవు. మహనీయుల చరిత్రను మరువకండి. చదువుల తల్లి సావిత్రి భాయ్ పూలే 125వ వర్ధంతి సందర్బంగా నీలి వందన జోహార్లు అర్పించారు.

# శ్రీమతి సావిత్రీబాయిపూలే గారి సేవలు చిరస్మరణీయం







డోన్ (విభారె ప్రతినిధి):–డోన్ పట్టణం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో గల్స్ హైస్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఎ. గ్రేసమ్మ అధ్యక్షతన శ్రీమతి సావిత్రీ భాయి పూలే గారి వర్ధంతి సందర్బంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ గ్రేసమ్మ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు.శ్రీమతి సావిత్రీబాయి పూలే జనవరి 3 1831 న జన్మించారు. భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని మరియు రచయిత్రి. ఆమె వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రీబాయి భర్తతో కలిసి 1848 జనవరి 1 న పూణేలోమొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కులకోసం పోరాటం చేయటం తమ సామాజికబాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసారు.మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రీబాయి పూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో "సత్యాన్ని" శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూడనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేఖంగా మరియు వితంతువు పునఃర్వివాహల కొరకు బలమైన ఉధ్యమం నడిపారు. కరువు వాతపడిన అనాథ బాలలను అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించినారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగా ప్రజల మనస్సున చిరస్మరనీయురాలిగా నిలిచారు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. సావిత్రిబాయి పూలే గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు చదువులోను, అవగాహనలోను, సమాజ సేవ లోను రాణించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.అలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహణ కలిపించారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని ,తుమ్మినప్పుడు దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని ,నీళ్ళు శరీరాని తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

# ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల-12 న చలో విజయవాడ

-ప్రభుత్వాన్ని హెచ్చరించిన

ఏ.ఐ.ఎస్.ఎఫ్-పి.డి.ఎస్.యు-టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



నందవరం (విభారె ప్రతినిధి):–ఉద్యోగాల భర్తీ కోసం ఈ నెల–12 న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని,రాష్ట్రంలో ఖాళీగా పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదలకు అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని నందవరం కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లోఏ.ఐ.ఎస్. ఎఫ్–పి.డి.ఎస్. యు–టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా విజేంద్ర, మహేంద్ర బాబు, సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రూప్ 1,2, పోస్టులు పెంచాలి. 7500 ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలి.మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు 2.35 భర్తీకి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి. ఉపాధి ఉద్యోగం కల్పించండి లేదా 5వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగ రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాలకే కుదించాలని నిరుద్యోగలారా కదలిరండి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ,సమీర్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నీలకంఠ, పీ.డీ.ఎస్.యు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవ లో సినీ నటుడు తనికేళ్ళ భరణి



శ్రీకాళహస్తీశ్వరాలయూ లో సినీ నటుడు తనికేళ్ళ భరణి కుటుంబ సమేతంగా గురువారం రాహు కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంలతో ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు నిర్వహించారు.దర్శనం అనంతరం వేద పండితులచే ఆశీర్వాదము ఇప్పించి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలను ఆలయ కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు అందించారు.ఆయన తో పాటు సూపరిటోదేట్లు విజయ సారది, నాగభూషణూ.,తదితరులు పాల్గోన్నారు

# ఏపీ లోను ఉద్యోగాలు భర్తీ చేయాలి

ఆర్వీ ఎఫ్ . రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి రియాజ్

నంద్యాల ( విభారె) – పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రం లో జంబో జాబుమేళాలు నిర్వహించారు అలాగే మన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.35 లక్షల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్బంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల 35 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ ఏపీ ఉద్యోగాల పోరాట సమితి పిలుపులో భాగంగా ఈనెల 12వ తేదీ శనివారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద వామపక్ష , విద్యార్థి , యువజన సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి రియాజ్ లు తెలిపారు.గురువారం నాడు నంద్యాలలోని స్థానిక కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఇప్పటికే రాష్టవ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగులుఉద్యోగాలు రాక నోటిఫికేషన్లు లేక ఆత్మహత్యలు చేసుకున్నారనీ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకపోతే నెలకు5వేలరూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు

# కొత్త కుళాయిలు కావలెను అనే వారికి బంపర్ ఆఫర్ ఇచ్చిన మున్సిపల్ అధికారులు




నంద్యాల ( విభారె) :– . మార్చి 14 నుంచి 19 వరకు వారం రోజుల పాటు ఇంటింటికి కుళాయి మేళా నిర్వహించబడును అని మున్సిపల్ అధికారులు తెలిపారు . అన్ని సచివాలయాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు దీనికి సంబంధించిన అప్లికేషన్లు తీసుకుంటారని చెప్పారు .ఖచ్చితంగా వారం రోజుల్లో కుళాయి బిగించబడుతుందని తెలిపారు . కుళాయి కావాలంటే ఇంటి పన్ను తప్పనిసరి.3 రోజుల్లో ఇంటికి సంబంధించిన పన్ను వేస్తారు.

4 రోజుల్లో కుళాయి బిగిస్తామని తెలిపారు . అడ్మిన్ మరియు అమెనిటీస్ సెక్రెటరీలు దీనికి పూర్తి బాధ్యత వహిస్తారని తెలిపారు. బీపియల్ వారు .సంవత్సరం ఇంటి పన్ను 500రూ లోపు ఉంటే కట్టవలసింది 200 రూ మాత్రమే. ఎటువంటి ఇతర చార్జీలు ఉండవని అన్నారు. ఏపియల్ కుళాయి -- మిగిలిన అన్ని కుటుంబాలకు డొనేషన్ 6000 రూపాయలు సెక్యురిటి డిపాజిట్ 960 రూపాయలు ఎస్టిమేషన్ చార్జీలు 1800 నుంచి 2,300 వరకు సుమారుగా 9,000 రూపాయలు కట్టవలసి ఉంటుందని తెలిపారు. ఇది మంచి అవకాశం ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు ఏ వైనా సమస్యలు, ఫిర్యాదుల కొరకు శ్రీనివాస రెడ్డి ,డీఈ . 9849905506వర ప్రసాద్ 8247078636రమణ మూర్తి 9849905566 వెంకటకృష్ణ కమిషనర్ 9849905860. గారిని అడిగి తెలుసుకోవాలని సూచించారు.

# 'మంచు' కోసం రంగంలోకి 'కోన'



మంచు ఫ్యామిలీ ఇప్పుడు సినిమాల పరంగా పెద్ద సంక్షోభాన్నే ఎదుర్కొంటోంది. ఆ ఫ్యామిలీ హీరోల సినిమాలు ఓ మోస్తరుగా ఆడి కూడా చాలా ఏళ్లయింది. మోహన్ బాబు విష్ణు మనోజ్.. ముగ్గురూ చివరగా చేసిన సినిమాలన్నీ పెద్ద డిజాస్టర్లే అయ్యాయి. తాజాగా 'సన్ ఆఫ్ ఇండియా'కు ఎదురైన పరాభవం గురించి అందరికీ తెలిసిందే.ఈ పరిస్థితుల్లో ఎలాంటి సినిమా చేయాలో తెలియని అయోమయం మంచు హీరోలను వెంటాడుతోంది. అందుకేనేమో ముందు అనుకున్న 'ఢీ' సీక్వెల్ను పక్కన పెట్టి 'గాలి నాగేశ్వరరావు' పేరుతో ఒక వెరైటీ సినిమా ఏదో చేస్తున్నాడు విష్ణు. ఇషాన్ సూర్య అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడని.. ఇందులో విష్ణు సరసన పాయల్ రాజ్పుత్ కథానాయిక అని ఇప్పటికే సమాచారం బయటికి వచ్చింది. ఇప్పుడీ సినిమా గురించి రెండు అప్డేట్స్ తెలిశాయి.అందులో ఒకటి.. ఈ చిత్రంలో ఒకప్పటి శృంగార తార సన్నీ లియోన్ ఓ కీలక పాత్ర చేస్తుండటం. ఈ విషయాన్ని ఇన్స్టాగ్రామ్ పోస్టు ద్వారా స్వయంగా సన్నీనే వెల్లడించింది. ఇంతకుముందు మంచు మనోజ్ 'కరెంటు తీగ'లో చిన్న క్యామియో చేసిన సన్నీ.. ఇప్పుడు మంచు విష్ణు సినిమాతో టాలీవుడ్లోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషమే.ఇక ఈ చిత్రానికి సంబంధించి మరో కొత్త అప్డేట్ ఏంటంటే.. దీనికి స్క్రిప్టు అందిస్తున్నది సీనియర్ రచయిత కోన వెంకట్ అట. ఒకప్పుడు 'ఢీ'తో విష్ణు కెరీర్కు మంచి ఊపు ఇచ్చిన ఘనత కోనదే. ఆయనకు కూడా ఆ సినిమా చాలా మంచి పేరు తెచ్చింది. ఆ తర్వాత భారీ విజయాలందుకున్న కోన.. ఒక దశ దాటాక వెనుకబడిపోయాడు.ఆయన కూడా రచయితగా మెరిసి చాలా కాలం అయింది. ఇప్పుడాయన ఫేడవుట్ దశలో ఉన్నాడు. ఇలాంటి రచయిత.. ఏమాత్రం ఫాంలో లేని మంచు విష్ణు సినిమాకు కథ అందించడం చిత్రమే. వీళ్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనెక్షన్ కలిపిందేమో అన్న సందేహాలు కలుగుతున్నాయి. మోహన్ బాబు సినిమాలోనూ వైసీపీ సానుభూతిపరులైన పోసాని ఆలీ తదితరులు నటించడం తెలిసిందే.

# ఆ విషయం అర్థం అవ్వడానికి నాకు 30 ఏళ్లు పట్టింది

యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ కూతురు శృతి హాసన్ అనడం కంటే.. హీరోయిన్ శృతి హాసన్ అంటే ఆమెకు ఎక్కువ ఇష్టం. తనకు తాను కష్టపడి పేరు దక్కించుకుంది. తండ్రి పేరును కేవలం సినిమాల్లో ఎంట్రీ కోసం వినియోగించుకున్న శృతి హాసన్ ఆ తర్వాత ఎప్పుడు.. ఎక్కడ కూడా మళ్లీ తండ్రి పేరును వాడుకోలేదు. హీరోయిన్ గా ఆమె ఎన్నో సినిమాల్లో నటించి కెరీర్ ఆరంభంలో విఫలం అయినా కూడా తండ్రి పేరును ఉపయోగించుకోలేదు.గబ్బర్ సింగ్ తో మొదటి కమర్షియల్ సక్సెస్ ను దక్కించుకున్న శృతి హాసన్ అప్పటి నుండి ఇప్పటి వరకు వెనుదిరిగి చూసుకోలేదు. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా హిందీ.. తమిళం లో కూడా అలరించింది. కేవలం సినిమాల్లోనే కాకుండా వెబ్ సిరీస్ ల్లో కూడా ఆకట్టుకుంది. నటనతోనే కాకుండా తన మ్యూజిక్ తో కూడా ఈ అమ్మడు ఆకట్టుకుంది. ఎప్పటికప్పుడు కొత్తదనంను ప్రయత్నించే శృతి హాసన్ లో కూడా లోపాలు బలహీనతలు ఉన్నాయట.ఆ విషయాన్ని స్వయంగా చెప్పుకొచ్చింది. కొందరు లోపాలను బలహీనతలు భయాలను దాచి పెట్టే ప్రయత్నం చేస్తారు. లేదంటే ఏదైనా రూపంలో తెలియజేసే ప్రయత్నం చేస్తారు. శృతి హాసన్ తన భయాలను మరియు బలహీనతలు దాచి పెట్టకుండా తన పాట లేదా ఏదైనా రచనతో బయట పెట్టేస్తుందట. చాలా విభిన్నంగా తన బలహీనతలను బయట పెడుతాను అంటూ చెప్పుకొచ్చిన ఈమె ప్రతి ఒక్కరు కూడా ఇలాగే చేస్తారేమో అంది.ఒక మనిషి యొక్క బలహీనత అనేది ఒక రూపంలో బయట పెట్టడం ద్వారా జనాలు వారిని గౌరవిస్తారని కూడా శృతి హాసన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడానికి నాకు 30 ఏళ్ల సమయం పట్టిందని



చెప్పుకొచ్చింది. బలహీనతలను బయట పెట్టేందుకు మార్గాలు చాలానే ఉన్నాయి. వాటిని బయట పెట్టే విధానంను బట్టి అవతలి వారి నుండి గౌరవం పొందవచ్చు అంటూ తన ఉద్దేశ్యంను చెప్పుకొచ్చింది. .ఇక శృతి హాసన్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం బాలయ్య కు జోడీగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తోంది. ఆ సినిమా లో చాలా విభిన్నమైన గెటప్ లో కనిపించబోతున్నట్లుగా చెబుతున్నారు. అంతే కాకుండా పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ కు జోడీగా కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సలార్ సినిమా లో ఈమె హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెల్సిందే.హిందీలో ఈమె నటించిన సినిమాలు మరియు సిరీస్ లు కూడా విడుదలకు సిద్దం అవుతున్నాయి. సినిమా హీరో ఎవరు.. దర్శకుడు ఎవరు అనే విషయాలతో సంబంధం లేకుండా తన పాత్ర ను చూసి కమిట్ అయ్యే హీరోయిన్ శృతి హాసన్ అంటూ టాక్ ఉంది.

# పూజాతో డిస్టెన్స్..కృతితో క్లోజ్ గా ఏంటి డార్లింగ్!

'రాధేశ్యామ్' లో జంటగా నటించిన ప్రభాస్–పూజాహెగ్డేలు ప్రచార కార్యక్రమాల్లో ఎంత దూరం మెయింటెన్ చేసారో తెలిసిందే. ఒకరికి ఒకరు ఎదరుపడినా..ఒకే సినిమాని ప్రమోట్ చేస్తున్నా పలకరించుకున్నా సన్నివేశం ఎక్కడా చోటు చేసుకోలేదు. పలకరింపు పక్కనబెడితే కనీసం ఒకరి ముఖాలు ఒకరు కూడా చూసుకోలేదు.ఈ సన్నివేశం చూసి కామన్ ఆడియన్ కే ఎన్నో సందేహాలు వచ్చాయి. ఇక మీడియా ఏ రేంజ్ లో హైలైట్ చేసిందో చెప్పాల్సిన పనిలేదు.ఆన్



సెట్స్ లో ఇద్దరి మధ్యా చోటు చేసుకున్న డిస్టబెన్సెన్ కారణంగా అలా వ్యవహరించారని ప్రచారం సాగింది. అలాగే 'రాధేశ్యామ్' షూటింగ్ సమయంలో టీమ్ కి పూజాహెగ్డే సరిగ్గా సహకరించలేదని హైలైట్ అయింది. ఆ కారణంగానూ టీమ్ తో సఖ్యత దెబ్బతిందన్నది అంతే ప్రచారంలోకి వచ్చింది. మరి ఆ ఎడ ముఖం..పెడ ముఖానికి అసలు కారణాలు అవేనా? ఇంకేవైనా ఉన్నాయా? అన్నది తెలియాలి. పూజా సంగతి పక్కనబెడితే..తాజాగా 'రాధేశ్యామ్' సినిమా ప్రచారంలోనే 'ఆదిపురుష్' హీరోయిన్ కృతి సనన్ గురించి ఓ రేంజ్ లో ప్రశంసలు కురిపించారు డార్లింగ్. "సాధారణంగా వ్యక్తుల గురించి తెలుసుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటాను. ఎక్కువగా ఎవరితోనూ మాట్లాడను. కానీ కృతి సనన్ తో మాత్రం క్లోజ్ గా మూవ్ అవుతా. 'ఆదిపురుష్' సెట్స్ కి ఆమె వస్తున్నప్పటి నుంచి ఎంతో సౌకర్యంగా ఉంటున్నాను. కృతితో చాలా కంపర్ట్ గా ఉంటాను. ఇద్దరం జోకులేసుకుంటాం "అని అన్నారు.ఈ డిస్కషన్ లో ఎక్కడా పూజా హెగ్డే గురించి ప్రభాస్ మాట్లాడింది లేదు. 'ఆది పురుష్' లో ప్రభాస్ జోడీగా కృతి సనన్ నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇక 'ఆదిపురుష్ 'షూటింగ్ మొత్తం 103 రోజుల్లో పూర్తి చేసారు. అందులో కొన్ని రోజుల్లేనే ప్రభాస్–కృతి సనన్ క్లోజ్ అయ్యారు. కానీ రెండు సంవత్సరాల పాటు 'రాధేశ్యామ్' సినిమా కోసం పనిచేసిన డార్లింగ్–బుట్టబొమ్మ ల మధ్య మాత్రం ఆ తరహా ఫ్రెండ్ షిప్ బిల్డ్ కాలేదు.ఒకరంటే ఒకరు గిట్టనట్టే వ్యవహరించారు. అంటే ఈ లెక్కన పూజా–ప్రభాస్ ఒకే సినిమాలో వృత్తి పరంగా కేవలం కలిసి నటించారు తప్ప స్నేహితులు కాలేకపోయారు అన్నది హైలైట్ అవుతోంది. అదీ ప్రభాస్ 'రాధేశ్యామ్' ప్రమోషన్ లో 'ఆదిపురుష్' హీరుయిన్ ని హైలైట్ చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

# 'జడ్డూ డబుల్ సెంచరీ చేయాలని రోహిత్ కోరుకున్నాడు.. కానీ అతడే'




కెప్టెన్గా తొలి టెస్టులోనే రోహిత్ శర్మ అదరగొట్టాడు. మొహాలీ వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రోహిత్ శర్మపై టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఇక ఈ మ్యాచ్లో టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాట్తోను బాల్తోను అత్భుతంగా రాణించాడు. ఇక తొలి ఇన్నింగ్స్లో రవీంద్ర జడేజా 175 పరుగులతో డబుల్ సెంచరీకు చేరువలో ఉన్నప్పుడు భారత్ ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసింది. ఈనేపథ్యంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్పై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఈ వివాదంపై అశ్విన్ తాజాగా స్పందించాడు."రోహిత్ శర్మ కెప్టెన్సీ అద్భుతమైనది. రోహిత్ ఫీల్డ్లో ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తాడు. అతడు జట్టును లీడ్ చేసే విధానంలో నేను చాలా మానవీయ విలువలను గమనించాను.అతడు జట్టులో ప్రతి ఒక్క ఆటగాడి గురించి తెలుసుకుంటాడు. ప్రతి ఒక్క ఆటగాడిలో విశ్వాసం పెంపొందించడానికి ప్రయత్నిస్తాడు. అతడు బౌలర్లను రొటేట్ చేసే విధానం అద్భుతమైనది. ఇక ఇన్నింగ్స్ డిక్లేర్ చేసే సమయం వచ్చినప్పటికీ జడేజా డబుల్ సెంచరీ సాధించాలని రోహిత్ కోరుకున్నాడు. జడేజా డబుల్ సెంచరీ సాధించాక ఇన్నింగ్స్ను డిక్లేర్ చేయాలని రోహిత్ భావించాడు. ఈ విషయాన్ని జడేజాకు తెలియజేశాడు. దానికి బదులుగా జడ్డు.. డబుల్ సెంచరీ నాకు ముఖ్యం కాదు, ఇన్నింగ్స్ను డిక్లేర్ చేయండి అని చెప్పాడు. అందుకే రోహిత్ ఇన్నింగ్స్ను డిక్లేర్ చేశాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**